తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి : 02 సంచిక 350 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి శుక్రవారం 6-06-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



# ఉద్యోగులకు 2 డీఏలు

ఒకటి ఇప్పుడు.. మరొకటి వచ్చే ఏడాది ఏప్రిల్‌లో
ఉద్యోగుల ఆరోగ్య పథకానికి ట్రస్ట్
బిల్లుల క్లియరెన్స్‌కు
ప్రతి నెలా 700 కోట్లు
5 గంటల పాటు సాగిన క్యాబినెట్ భేటీ

**హైదరాబాద్, జూన్ 5:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని నిర్ణయించింది. ఒక కరువు భత్యాన్ని(డీఏ) వెంటనే, మరొక డీఏను వచ్చే ఏప్రిల్‌లో ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9.30 గంటల వరకు కొనసాగింది. ఐదు గంటల పాటు జరిగిన ఈ భేటీలో ఉద్యోగ సంఘాల డిమాండ్లతో పాటు పలు అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు తెలియజేశారు. ఉద్యోగుల డిమాండ్లపై మే 6న ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ నివేదికను సమర్పించిందని తెలిపారు. ఉద్యోగులు ఇచ్చిన 57 డిమాండ్లను పరిశీలించిన మంత్రివర్గం.. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం కొన్ని అంశాలను ఆమోదించగా, మరికొన్నింటిని పరిశీలనకు స్వీకరించిందని వెల్లడించారు. ప్రధానంగా డీఏ గురించి ఉద్యోగ సంఘాలు ఎదురు చూస్తున్నాయన్నారు. ఈ డీఏల చెల్లింపు వల్ల ప్రభుత్వంపై పడే ఆర్థిక భారాన్ని లెక్కించి, రెండు డీఏలు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2023 జనవరి 1 నుంచి బకాయి ఉన్న డీఏల్లో ఒకదాన్ని వెంటనే చెల్లిస్తామన్నారు. అప్పటి నుంచి బకాయి పడిన సొమ్మును 28 వాయిదాల్లో చెల్లిస్తామని తెలిపారు. మరో డీఏను వచ్చే ఏప్రిల్‌లో ప్రకటించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

పలువురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్, జూన్ 05:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతిచెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## శర్మిష్ఠ పనోలికి మధ్యంతర బెయిల్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలికి కోల్‌కతా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ. 10,000 పూచీకత్తు(బెయిల్ బాండ్) సమర్పించాలని ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. 'లా' విద్యార్థిని అయిన 22 ఏళ్ల శర్మిష్ఠని కోల్‌కతా పోలీసులు గత వారం గుర్గాంలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆమెను కోల్‌కతా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## మోదీ నివాసంలో 'సిందూర్ మొక్క'

న్యూఢిల్లీ, జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా



గురువారం ప్రధాని మోదీ తన అధికార నివాస ప్రాంగణంలో సిందూర్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో మోదీ స్పందిస్తూ.. దేశంలోని మహిళల స్ఫూర్తికి, పరాక్రమానికి ఈ మొక్క గుర్తుగా ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవల తాను గుజరాత్‌లోని కచ్‌కు వెళ్లినపుడు 1971 యుద్ధ సమయంలో అత్యంత ధైర్యం ప్రదర్శించిన మహిళల బృందం తనకు ఈ మొక్కను బహూకరించిందని చెప్పారు. ఢిల్లీలోని 7, లోక్‌కళ్యాణ్ మార్గ్ నివాసంలో ఆ మొక్కను నాటుతానని అప్పుడే వాళ్లకు మాట ఇచ్చానన్నారు. కాగా, ప్రపంచ పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి దేశం స్వప్రయోజనాలు పక్కనబెట్టి ముందుకు రావాలని ఓ వీడియో సందేశంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# పథకాలే ప్రచారాస్త్రాలు!

- ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఆదరణ పొందాలి
- అన్ని స్థాయిల నేతల సమన్వయంతో పనిచేయాలి: మీనాక్షి నటరాజన్
- మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్ పార్లమెంట్ పరిధి నేతలతో భేటీ

**హైదరాబాద్, జూన్ 5:** రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లి.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి ఆదరణను పొందాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రభావం క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గురువారం గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్ పార్లమెం ట్ నియోజకవర్గాల పరిధి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం జరిగింది. మీనాక్షి మాట్లాడుతూ.. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ పట్ల అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేసిన వారి కి కచ్చితంగా గుర్తింపు, గౌరవం దక్కుతుందనే భరోసానిచ్చారు. కొన్నిప్రాంతాల్లో పార్టీ సీనియర్లకు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల మధ్య కొంత సమన్వయ లోపమున్నట్టు గుర్తించినట్లు చెప్పారు. కాగా, జిల్లాల్లోని కొంతమంది ఉన్నతాధికారులు తమ మాటను ఖాతరు చేయడంలేదని.. దీంతో పార్టీ కార్యకర్తలకు సాయం అందించలేకపోతున్నామని మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ నేతలు మీనాక్షి దృష్టికి తెచ్చా రు. ఈ విషయంపై సీఎంతో చర్చించి చక్కదిద్దడానికి యత్నిస్తానని ఆమె హామీనిచ్చినట్టు తెలిసింది. మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు సూటిగా వివరించాలన్నారు.

**మల్లు రవిపై చర్యలు తీసుకోండి..**

క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిపై చర్యలు తీసుకోవాలంటూ మీనాక్షి నటరాజన్, మహేశ్ గౌడ్‌కు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేసిన విషయం ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. అలంపూర్



బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే విజయుడుతో సన్నిహితంగా ఉంటూ పెండింగ్ బిల్లులు ఇప్పిస్తూ కమీషన్లు తీసుకుంటున్నారని.. తమ ను పట్టించుకోవట్లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. ఇటీవలే పార్టీలో చేరిన అచ్చంపేటకు చెందిన ఓ నాయకుడికి పదవి ఇవ్వడానికి పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్టు ఇప్పటికే ఆయనపై ఫిర్యాదులున్నాయి.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గుండెపోటుతో మృతి

**తొవ్వ ,ప్రతినిధి , జూన్ 05:**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(62) తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు. గుండె సంబంధిత సమస్యతో మధ్యాహ్నం మాగంటి గోపీనాథ్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వచ్చారు. ఆయనను వెంటనే ఐసీయూకు తరలించి చికిత్స ప్రారంభించారు. విషయం తెలుసుకున్న బీఆర్?ఎస్ నేతలు హరీశ్ రావు, ఇతర నాయకులు గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్నారు.మాగంటి గోపీనాథ్ ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం చికిత్స కొనసాగుతోందని, ఆయన క్షేమంగా రావాలని హరీశ్ రావు ఆకాంక్షిం చారు. మాగంటి గోపీనాథ్ ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్?ఎస్ సభ్యునిగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన టీడీపీ తరఫున, 2018, 2023లో బీఆర్?ఎస్? తరపున



గెలుపొందారు.

**వైద్యానికి స్పందిస్తున్నారు**

మాగంటి గోపీనాథ్ క్రమంగా కోరుకుంటు న్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. ఎవరూ మానసిక ఆందోళన గురికావద్దని, మీడియా తప్పుడు సమాజాన్ని అందించవద్దని కోరారు. ఇప్పటివరకు ఆయనకు ఎలాంటి ఇబ్బంది లేదని, వైద్యానికి స్పందిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన కొన్ని పరిస్థితుల వల్ల మాగంటి గోపీనాథ్ కొంత ఒత్తిడి కి గురయ్యారనని, సర్దార్ ఆత్మహత్య చేసుకున్నప్పటి నుంచి ఆయన ఒత్తిడికి గురయ్యారని అన్నారు. ఆయన పూర్తి ఆరోగ్యంగా బయటకు రావాలని కోరుకుంటున్నామని, అందరూ పూజలు చేయాలని కోరారు. 48 గంటలు వైద్యుల పర్యవేక్షణలో మాగంటి ఉంటారని తెలిపారు.

# హైదరాబాద్‌లో రాఫెల్!

- యుద్ధవిమానాల ఫ్యూస్‌లాజ్ తయారీకి - టాటా సంస్థతో దసో ఒప్పందం



**న్యూఢిల్లీ, జూన్ 5:** రాఫెల్ యుద్ధవిమానాలకు అవసరమైన ఫ్యూస్‌లాజ్‌ను(విమాన మధ్య భాగాన్ని) ఇకపై భారత్‌లోనే తయారు చేయనున్నారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) సంస్థ వీటిని తయారు చేయనుంది. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ విమానాల తయారీ సంస్థ దసో ఏవియేషన్‌తో టీఏఎస్ఎల్ 4 ఒప్పందాలు కుదుర్చుకుంది. ఫ్యూస్‌లాజ్ తయారీ కేంద్రాన్ని టీఏఎస్ఎల్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. నౌకాదళానికి రాఫెల్ మెరైన్ జెట్లు అందజేయడానికి భారత ప్రభుత్వం ఫ్రాన్స్‌తో ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.64 వేల కోట్ల ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. దాని ప్రకారం రాఫెల్ జెట్ల బాడీ ఉత్పత్తికి ఒక కేంద్రాన్ని భారత్‌లో ఏర్పాటు చేయాల్సి ఉంది. దాన్నే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రంలో రాఫెల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఫ్యూస్‌లాజ్ సహా కీలక సామగ్రిని తయారు చేస్తారు. విమానానికి ఫ్యూస్‌లాజ్ అత్యంత కీలకమైన భాగం. ఇది సిలిండర్ ఆకారంలో ఉంటుంది. విమానాల వినియోగాన్ని బట్టి ఫ్యూస్‌లాజ్‌ను డిజైన్ చేస్తారు. 2028 ఆర్థిక సంవత్సరానికల్లా ఫ్యూస్‌లాజ్ తయారీని హైదరాబాద్‌లో ప్రారంభించను న్నారు. నెలకు రెండు ఫ్యూస్‌లాజ్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాఫెల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఈ ఫ్యూస్‌లాజ్‌లను ఫ్రాన్స్ వెలుపల తయారు చేయనుండడం ఇదే తొలిసారి. ఇది రక్షణ ఉత్పత్తుల తయారీలో 'మేకిన్ ఇండియా'కు ఊతమిచ్చే ప్రాజెక్టు అని నిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లో తమ సరఫరా ప్రక్రియను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయాత్మక అడుగు వేసినట్లు దసో ఏవియేషన్ చైర్మన్ ఎరిక్ ట్రాపియర్ చెప్పారు. తమతో కలిసి పనిచేస్తున్న టీఏఎస్ఎల్‌కు కృతజ్ఞతలు చెప్పారు. భారత ఏరోస్పేస్ పరిశ్రమలో టీఏఎస్ఎల్ ప్రధాన సంస్థగా ఉందన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం 6-6-2025



# జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ గారు డివిజన్ లోని ప్రధాన సమస్యలను మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి గారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నవోదయ కాలనీలో ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న డ్రైనేజీ అవుట్ లెట్ సమస్యపై చర్చిస్తూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని మేయర్ గారిని కోరారు. అక్కడి కాలనీలో డ్రైనేజీ అవుట్ లెట్ లేకపోవడం వల్ల జలాలు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వివరించారు. అపర్ణ సరోవర్ వెనుక భాగంలోని ఓపెన్ ఏరియాలోకి మొత్తం సీవేజ్ నీరు చేరుతుండడం వల్ల అక్కడి నివాసితులు తీవ్రమైన దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని వివరించారు. దీంతోపాటు, చిన్ని వర్షాలు పడినప్పటికీ గల్లీలు మునిగిపోతున్నాయని, వర్షపు నీటి పైపులు, డ్రైనేజీ కాలువలు కూడ శాసనబద్ధంగా నిర్మించాల్సిన అవసరం ఉందని గంగాధర్ రెడ్డి గారు స్పష్టంగా చెప్పారు.

**ప్రధానంగా ఆయన సూచించిన అంశాలు:**

1. నవోదయ కాలనీకి ప్రత్యేకంగా డ్రైనేజీ అవుట్ లెట్ ఏర్పాటు చేయడం.
2. అపర్ణ సరోవర్ వెనుక భాగంలో ఉన్న ఓపెన్ ఏరియాలోకి సీవేజ్ నీరు వెళ్లకుండా నివారించే చర్యలు. 3. కొత్త డ్రైనేజీ కాలువలు నిర్మించేందుకు తక్షణంగా ప్రణాళికలు రూపొందించడం. 4 ప్రజల ఆరోగ్యం, శుభ్రత దృష్టిలో ఉంచుకుని పక్కా ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ అధికారులు వీటిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గంగాధర్ రెడ్డి గారు కోరారు

# హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో రాష్ట్ర స్థాయి కిసాన్ మేళా

## శ్రీ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం




అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు రైతులకు తెలియజేయునది ఏమనగారేపు అనగా (06/06/2025) రోజున హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో లిరాష్ట్ర స్థాయి కిసాన్ మేళా ఉదయం 10:00 గంటలకు స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగును ఈ షోలో వివిధ వ్యవసాయ ఉత్పత్తులు ప్రదర్శన నూతన పంటల సాగు సాంకేతిక నూతన వ్యవసాయ యంత్రాలు పరికరాలు ప్రదర్శన మరియు ప్రత్యక్షంగా వాటి పని విధానం రైతులకు చూపించబడును వ్యవసాయ ఉద్యానవన పశు సంవర్ధక మరియు మత్స్య శాఖ విభాగాలు విశ్వవిద్యాలయాలు బ్యాంకులు. ఎఫ్ పి ఓ లు స్టార్టప్ కంపెనీలు వ్యవసాయ అనుబంధ రంగాల ప్రైవేట్ కంపెనీలు సంబంధించిన (150) స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అవార్డు గ్రహీత అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఉండును రైతు రైతులు అందరూ ఈ సదా అవకాశం వినియోగించుకోగలరు బస్సులో సౌకర్యం కూడా కలదు వచ్చిన రైతులందరికీ భోజన వసతి కలదు ఇటిక్ కిసాన్ మేలకు రైతు కుటుంబ సభ్యులందరూ వచ్చి సద్వినియోగం చేసి జయప్రదం చేయాలని మనవి ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సొసైటీ డైరెక్టర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు యువజన సంఘాలు నాయకులు పార్టీ అనుబంధ సంఘాలు సోషల్ మీడియా మిత్రులు 33 గ్రామాల గ్రామఅధ్యక్షులు వారితోపాటు రైతు నాయకులు రైతులను అధిక సంఖ్యలో తీసుకురావాలని కోరుతూలి ఇట్లుమీజిజంగాపల్లి ఐలయ్య అక్కన్నపేట మండల అధ్యక్షుడు

# బలహీనులపై దాడి పోలీసులకే అవమానం !



పోలీసులు ఓ వృద్ధ రైతును మెడపెట్టి బయటకు గెంటేసిన వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కలకలానికి కారణం అయింది. భూభారతి చట్టం తెచ్చినందున నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సుల్లో తన సమస్యను చెప్పుకునేందుకు నిర్మల్ జిల్లాలో ఓ రైతు ఎమ్మార్వో ఆఫీసుకు వచ్చాడు. అక్కడ ఉన్న అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆ వృద్ధరైతును మెడపట్టి బయటకు గెంటేశారు. ఈ దృశ్యాలు వైరల్ అయ్యాయి. దీంతో ప్రభుత్వంపై అందరూ విరుచుకుపడ్డారు. ఆ పోలీసును సస్పెండ్ చేశారు. కానీ జరగాల్సినా నష్టం జరిగింది.

**సామాన్యులపై చూపించాల్సింది ఫ్రెండ్లీ పోలీసింగ్**

ప్రజలు రకరకాల సమస్యలతో ఉంటారు. వారి గోల వారిది. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వాలు చేసే తప్పులను సవరించుకోవడానికి వారు రోజుల తరబడి కార్యాలాయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. తప్పు ప్రభుత్వం, అధికారులు చేస్తారు.. బాధితులుగా ప్రజలు నిలుస్తారు ఇలాంటి వారు ఆఫీసులకు వచ్చినప్పుడు ఛీత్కారాలు ఎదురవుతాయి. తప్పు చేసిన వాడే దిద్దడానికి సతాయిస్తాడు. ఇలాంటి విషయాల్లో ప్రజలకు కోపం వస్తుంది. ఇలాంటి సామాన్యుల విషయంలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ చూపించాలి. అది వారి బాధ్యత కూడా. కానీ నిర్మల్ లో రాంచందర్ అని అసిస్టెంట్ సబ్ ఇన్స్ పెక్టర్ అన్ని హద్దులూ దాటిపోయారు. 90 ఏళ్ల వృద్ధుడిపై ప్రతాపం చూపించారు.

**నేరస్తులతో కఠినంగా ఉండాలి!**

ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది అందరికీ వర్కవుట్లు కాదు. నేరస్తులకు భయం ఉండాలి. పోలీసులు ఆ భయాన్ని కొనసాగించాలి. కానీ సామాన్యుల విషయంలో మాత్రం కాదు. దొంగలు, తప్పుడు పనులు చేసేవారికి అమ్మో పోలీస్ అనే భయం ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. కానీ పోలీసులు ఇలాంటి వారికి పలుకుబడి ఉంటుందని రాజకీయ నేతల మద్దతు ఉంటుందని వారితో సౌమ్యంగా ఉండి.. ఏ అండ ఉండని సామాన్యులపై జులుం ప్రదర్శించడం మాత్రం పోలీసుల ఇమేజ్ ను మసక బారుస్తుంది.

**పోలీస్ సంస్కరణలు అత్యవసరం**

పోలీసు శాఖలో సంస్కరణలు చేపట్టాల్సిన అత్యవసం కనిపిస్తోంది. తప్పు చేసిన ఒక్క ఏఎస్ఐను బదిలీ చేయడం వల్ల ..చర్యలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదు. పోలీస్ శాఖలో సీరియస్ గా సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది. సామాన్యులకు ఫ్రెండ్లీ పోలీసింగ్.. నేరస్తులకు కఠిన చర్యలు తీసుకునే భయం కల్పించే పోలీసింగ్ విధానాన్ని పాటించాల్సి ఉంది. బలహీనులపై దాడి చేస్తే అది పోలీస్ పవర్‌కే అవమానం.

# మంత్రి కొండా సురేఖకు తీవ్ర అస్వస్థత



తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉండటంతో ఆమె సెక్రటేరియట్ కు వచ్చారు. మీటింగ్ హాల్ లోకి వెళ్తుండగా సడెన్ గా కళ్ళు తిరిగి పడిపోయారు. కొండా సురేఖ ఒక్కసారిగా పడిపోవడంతో ఆమె భద్రత సిబ్బంది వెంటనే అలర్ట్ అయ్యారు. వైద్యులను పిలిపించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న వైద్యులు ఆమెను చెక్ చేసి లోబీపీ, షుగర్ వల్ల కళ్ళు తిరిగి పడిపోయారని చెప్పారు. కొండా సురేఖ లోబీపీకి కారణంఆమె ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడమే. ఫుడ్ తీసుకోకపోవడంతో షుగర్ లెవల్స్ పడిపోయాయి. దాంతో ఆమె లోబీపీతో కళ్ళు తిరిగి పడిపోయారు. సెక్రటేరియట్ లోని ఎమర్జెన్సీ వైద్యులు ఆమెకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఆహారం తీసుకున్నారు కొండా సురేఖ . కాసేపు అక్కడే విశ్రాంతి తీసుకున్నారు. కాసేపటి తర్వాత కొండా సురేఖ కేబినేట్ భేటీలో పాల్గొనేందుకు వెళ్లిపోయారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్ లో తెలంగాణ మంత్రివర్గ సమావేశం ప్రారంభం అయింది. రాజీవ్ యువవికాసం , వానాకాలం పంటలపై చర్చతోపాటు, ఇందిరమ్మ ఇల్లు, భూభారతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యపై ప్రభుత్వ జీవోను అమలు చేయాలి

## - DROకి జర్నలిస్టుల వినతి



గుంటూరు జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి ం నిస్వార్థంగా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (%ఘ్రాజెజీఖీ%) మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ (%ఘ్రాదీజూ%) పేర్కొన్నాయి. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్యను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా జీఓ జారీ చేసినప్పటికీ, దాన్ని జిల్లాలో పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ సంబంధిత అధికారులు కొన్ని సూచనలు, ఆదేశాలు జారీ చేసినప్పటికీ, చాలా ప్రైవేట్ విద్యా సంస్థలు వాటిని పాటించకపోవడంతో జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంపై గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోరెవెన్యూ అధికారి షేక్ ఖాజావలి (%ణ=నా%)కి వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్య హక్కు అందుబాటులోకి రావడానికి జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పట్నాల సాయి కుమార్, బోస్క సువర్ణ బాబు, శామ్యూల్, పుల్లారావు, శివ, సువర్ణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# .'బన్నీని చేసినట్లే డిప్యూటీ సీఎంను అరెస్ట్ చేయాలి'



బెంగళూరు తొక్కిసలాట ఘటనలో ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెడ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ప్రతిపక్ష బీజేపీ పార్టీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసింది. తెలంగాణలో హీరో అల్లు అర్జున్ను అరెస్ట్ చేసినట్లే, కర్ణాటకలో డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ శ్రేణులు.. కుంభమేళా తొక్కిసలాటలో ప్రధాని మోదీని అరెస్ట్ చేశారా అని కౌంటర్ ఇస్తున్నారు.

# రాహుల్కు ఎంపీ శశిథరూర్ కౌంటర్!



'నరేందర్.. సరెండర్' అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో ఎప్పుడూ మూడో పక్షం జోక్యం లేదని పేర్కొన్నారు. అఖిలపక్ష ఎంపీల బృందం వాషింగ్టన్ డీసీ చేరుకొన్న సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఆపిన వెంటనే తాయు యుద్ధం నిలిపేస్తామని చెబుతూనే ఉన్నామని చెప్పారు. అదే పాక్ చేసిందని ఎంపీ పేర్కొన్నారు.

# పచ్చదనాన్ని పెంచుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం



**వృక్షో రక్షతి రక్షితః**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లోని చిత్తారమ్మ దేవి నగర్ లో గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి గారు మరియు జగద్గిరిగుట్ట సిఐ నరసింహా గారు గారు మొక్కలు నాటి పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి గారు మాట్లాడుతూ ఈ విధంగా చెట్లను నాటితే అవే ప్రగతికి మెట్లు అని నినదించారు. అదేవిధంగా పిల్లలందరూ తమ పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటినట్లయితే భావితరాలకి స్వచ్ఛమైన పర్యావరణం ఇవ్వవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్య పున్నారెడ్డి గారు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్



ఈరోజు కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ – వివేకానంద నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు పులి గోళ్ళ శ్రీనివాస్ యాదవ్, ఏడుకొండలు, శ్రీనివాస్,ప్రకాష్, ముకుంద రామారావు గారి ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ బండి రమేష్ గారు శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక మహోత్సవ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మోయు నుద్దిన్, నరసింహ యాదవ్, మస్తాన్ రెడ్డి ,కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, రవి ముదిరాజ్ ,సతీష్ రెడ్డి, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలంపల్లి గేట్ తండా సమీపంలో రోడ్డు ప్రమాదం: 8 మంది తీవ్రంగా గాయాలు



**ఖమ్మం జిల్లా, జూన్ 5:**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పేరేపల్లి గ్రామంలో నిర్వహించిన వివాహ వేడుకకు హాజరైన గుండాల మండలం కాచినపల్లి గ్రామానికి చెందిన బృందం రవాణా అవుతుండగా దుర్ఘటన చోటుచేసుకుంది. పోలంపల్లి గేట్ తండా గ్రామ శివారులో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద టాటా మ్యాజిక్ వాహనం స్టీరింగ్ విరిగిపోవడంతో వాహనం అదుపు తప్పి పక్కకు వెళ్లింది. ఈ ప్రమాదంలో వాహనంలో ప్రయాణిస్తున్న సుమారు 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడినవారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో వాహనంలో మొత్తం 8 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం.

# తాజా సమాచారం

## కేసులో సీజైన గంజాయి అమ్మకం..! - గంజాయి కేసులో తాండూర్ ఎక్సైజ్ కానిస్టేబుల్

### తనిఖీల్లో పట్టుకున్న షాద్ నగర్ పోలీసులు - 1.5 కిలోల గంజాయి పట్టివేత

### షాద్ నగర్ సిఐ విజయకుమార్ వెల్లడి




షాద్ నగర్ లో పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ యువకుడిని అదుపులోకి తీసుకోగా అతని వద్ద కిలోన్నర గంజాయి లభించింది.. తీగ లాగితే డొంక కదిలినట్టు తాండూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ అయిన గంజాయిని బయటికి తీసి ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ దీనిని తన బంధువు ద్వారా విక్రయించేతువు తీసుకు వెళుతుండగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంచలన సంఘటన వివరాలను షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ గురువారం ఈ కేసుకు సంబంధించిన విషయాలు మీడియాకు వెల్లడించారు. ఈనెల 4వ తేదీన పట్టణంలోని ఫరూక్ నగర్ యాదవ కాలనీ ఈద్గా వద్ద స్థానిక ఎస్సై దేవరాజ్ వాహనాల తనకి చేస్తుండగా అంజద్ (32) అనే యువకుడు చేతిలో కవర్ తీసుకొని అనుమానాస్పదంగా వెళుతుండగా పోలీసులు అతని వద్ద సోదా చేశారు. చేతి కవర్ లో గంజాయి వాసనను పసిగట్టి ఎస్సై దేవరాజ్ తదితర సిబ్బంది అతని అదుపులోకి తీసుకున్నారనీ సిఐ విజయ్ కుమార్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా తాండూర్ ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గులాం సుల్తాన్ అహ్మద్ (52) సీజ్ చేసి ఉంచిన గంజాయిని బయటకు తీసి తన వరుసకు కుమారుడైన అంజద్ కు అమ్మాలని అందజేశాడనీ పోలీసులు పేర్కొన్నారు. ఈ గంజాయిని అమ్మే క్రమంలో అంజాత్ షాద్ నగర్ పోలీసులకు చిక్కినట్లు తెలిపారు. కంచె చేను మేసిన చందంగా తప్పుచేసి ఇరుక్కున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ గులాం సుల్తాన్ అహ్మద్, అంజద్ ఇరువురులను పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 75 వేల విలువగల ఈ గంజాయితోపాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని తన వరుసకు బాబాయి అయిన గులాం సుల్తాన్ అహ్మద్ తో కలిసి గంజాయి విక్రయాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ కేసును శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై దేవరాజును అభినందిస్తూ వారికి తగిన రివార్డు కోసం పై అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని సిఐ విజయకుమార్ తెలిపారు..

## ఢిల్లీలో కాంగ్రెస్ హైకమాండ్‌ను కలిసిన

## తెలంగాణ మాదిగ వర్గానికి చెందిన ఎమ్మెల్యేల బృందం



ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీ మల్లికార్జున ఖర్గే గారిని మరియు పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీ కే.సీ. వేణుగోపాల్ గారిని తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి కల అయిన ఎస్సీ వర్గీకరణకు గౌరవ సుప్రీంకోర్టు అనుకూల తీర్పు వెలువడిన వెంటనే, శాసనసభలో తీర్మానం చేసి, దేశంలో ఏ ఇతర రాష్ట్రం ఇంకా అమలు చేయని ఈ చట్టాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన గౌ. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, గౌ. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి తెలంగాణ మాదిగ వర్గం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 32.33 లక్షల మాదిగ జనాభా ఉంది. ప్రస్తుతానికి ఈ సంఖ్య సుమారు 50 లక్షలకు పెరిగిన నేపథ్యంలో, రాష్ట్రంలో అతి పెద్ద సామాజిక వర్గంగా ఉన్న మాదిగ జాతికి త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు, నిజమైన కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారుఈ విషయాన్ని శ్రీ ఖర్గే గారు మరియు శ్రీ వేణుగోపాల్ గారు శ్రద్ధగా విని, సానుకూలంగా స్పందించారు. మాదిగ వర్గానికి తగిన న్యాయం తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ మరియు ధర్మపురి ఎమ్మెల్యే శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌పై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిన గౌ. శ్రీమతి సోనియా గాంధీ, శ్రీ రాహుల్ గాంధీ, గౌ. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్, ఎస్సీ వర్గీకరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, కో కన్వీనర్ శ్రీ దామోదర రాజనర్సింహా మరియు కమిటీ సభ్యులకు మాదిగ జాతి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారితో పాటు ఎమ్మెల్యేలు శ్రీ మందుల సామెల్ గారు, డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారు, శ్రీ కాలే యాదయ్య గారు పాల్గొన్నారు.

## మానవ మనుగడ సాధ్యం మానవ మనుగడకు ప్రాణవాయువు

ఈరోజు లిప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు గారు మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిచెట్లతోనే మానవ మనుగడ సాధ్యం మానవ మనుగడకు ప్రాణవాయువు ప్రపంచానికి జీవనాధారం అయినటువంటి చెట్లను రక్షించుకోవాల్సిన బాధ్యత ఈరోజు యావత్ ప్రపంచం మీద ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయ పడ్డారు ఇందులో భాగంగా ఈరోజు తన నివాసం వద్ద నుండే మొక్కలు నాటి ఈ కార్యక్రమం రానున్న 100 రోజుల్లో బోడుప్పల్ మొత్తం అనేక వేల మొక్కలు నాటి బోడుప్పల్ మున్సిపాలిటీ రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని – అందుకు లిఫెడరేషన్ ముందు వరుసలో ఉండి ఆనేక వేల మొక్కలు నాటుతుంది అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు అబ్రహం లింకన్, అడ్వైజర్ రామ్ చందర్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు పెంచుదాం,భూమిని కాపాడుకుందాం.. జగదీశ్వర్ గౌడ్




**తెలంగాణ తెలుగు వెలుగు శేరిలింగంపల్లి**

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీ అభిషేక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలను నాటారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ గారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాలి,నీరు,నిప్పు,ఆకాశం,భూమి పంచభూతాలు,ప్రకృతిలో మనం బాధ్యతగా ఉంటే ప్రకృతి మనల్ని బాగా చూసుకుంటుంది. మనిషికి మాత్రమే సొంతం అనుకుంటే,మిగిలిన జీవరాసులకూ సమాన హక్కు ఉన్న ప్రకృతిని మనిషి మాత్రమే వాడుకుంటే మనిషి మనుగడకే ప్రమాదం అవుతుందని,ప్రకృతిని ప్రేమిస్తూ,పర్యావరణాన్ని రక్షిస్తూ,ముందుకు సాగితే,ప్రకృతి మన భవిష్యత్ తర తరాలకు సాయం చేస్తుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు,ఉపాధ్యాయులూరాజశేఖర్, శ్రీనివాస్, చంద్రశేఖర్ ,లత,రోజా, నాయకులుసయ్యద్ గౌస్,సంఘ,దేవేందర్,అమన్,బాలరాజు సాగర్,సందీప్ ముదిరాజ్,నవీన్ ముదిరాజ్, నర్సింహ గౌడ్,టోనీ,విజయ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ముఖద్వాం ప్రారంభోత్సవ కార్యక్రమం



హస్మత్ పేట పరిధిలో వేంచేసియున్న శ్రీ దుర్గామాత, పరమేశ్వర సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ముఖద్వాం ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ నిర్వహకుడు దండగుల యాదగిరి గారి ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ సర్వ సత్యనారాయణ గారు ,కూకట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య గారు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి గారు, ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు రాజేందర్ మరియు అస్లాం, కెపిహెచ్బి ప్రెసిడెంట్ ప్రవీణ్ , రవీందర్ రెడ్డి, కెపిహెచ్బి వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్, నాయకులు షహన్నా, కనకరాజ, సందీప్, కిరణ్ గౌడ్, దండగుల అమూల్య విజయలక్ష్మి ,రమాదేవి ప్రగతి , రేష్మ తదితరులు పాల్గొన్నారు.


## షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్టలో “సత్తి” దంపతులు

**తెలుగు – వెలుగు, తూ.గో జిల్లా బ్యూరో (అనపర్తి):**



రంగంపేట మండలం వడిశలేరు లో షిరిడి సాయిబాబా నూతన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి బాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## “మన భవిష్యత్తు వర్ధిల్లేలా ప్రకృతిని పెంచుకుందాం.



ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం, మార్పుగా మారండి – ఎక్కువ మొక్కలు నాటండి, తక్కువ వ్యర్థాలు చేయండి మరియు మనకు జీవితాన్ని ఇచ్చే వాటిని రక్షించండి.’ ు కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోరారు..

## షాద్ నగర్ ఆంధ్రజ్యోతి విలేఖరి సంజయ్ కుమార్ ను పరామర్శించిన జర్నలిస్టులు



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆంధ్రజ్యోతి సీనియర్ విలేఖరి సంజయ్ కుమార్ బైక్ ప్రమాదంలో గాయపడటంతో ఆయనను గురువారం షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు ఎండి ఖాజాపాషా (కేపి), రాఘవేందర్ గౌడ్ లు పరామర్శించారు. రోడ్డుపై బైక్ స్కిట్ జరిగి కింద పడడంతో ఎడమ చేయి ఎడమ కాలు ఎముక విరిగిందని తెలిపారు. గాయం నుండి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఆగస్టు 15 కల్లా పదిహేను లక్షల బంగారు కుటుంబాల దత్తత: సీఎం చంద్రబాబు



ఆగస్టు 15 కల్లా పదిహేను లక్షల బంగారు కుటుంబాల దత్తత: సీఎం చంద్రబాబుఏపీలో ఆగస్టు 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మరింత వేగవంతంగా మార్గదర్శి నమోదు ప్రక్రియ చేయాలని అధికారులకు సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. పీ4 విధానంపై బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో సీఎం సమీక్ష నిర్వహించారు. రాజధాని భూసేకరణ పీ4కు కేస్ స్టడీగా సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 70వేల కుటుంబాలకు పీ4 ద్వారా సాయం చేశామని గుర్తు చేశారు

## త్వరలో ఆండ్రాయిడ్ 16 రిలీజ్



ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ యూజర్లకు గుడ్ న్యూస్. త్వరలో ఆండ్రాయిడ్ 16 అందుబాటులోకి రానుంది. గూగుల్ ఆండ్రాయిడ్ 16ను జూన్ నెలలోనే విడుదల చేయనున్నట్లు ధృవీకరించింది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలల్లో ఆండ్రాయిడ్ వెర్షన్‌ను గూగుల్ రిలీజ్ చేస్తుంది. ఈ సారి కొంచెం ముందుగానే ఆండ్రాయిడ్ 16ను విడుదల చేయనుంది. పిక్సెల్ 6 నుంచి పిక్సెల్ 9ఎ వరకు, తర్వాత శామ్‌సంగ్ ప్రీమియం సిరీస్ ఫోన్లకు తొలుత ఈ అప్‌డేట్ రానుంది.

## తెలంగాణలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీలు



తెలంగాణ : రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్, మహిళా భద్రత విభాగం, సీఐడీ అదనపు DGగా చారు సిన్హా, FSL, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా శిఖా గోయల్, చార్మినార్ రేంజ్ DIGగా తఫ్సీర్ ఇక్బాల్, మెదక్ SPగా డీవీ శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ జిల్లా SPగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, సౌత్ ఈస్ట్ జోన్ DCPగా చైతన్యకుమార్ బదిలీ అయ్యారు.

## త్రివిధ దళాలకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాల ప్రదానం



Jun 05, 2025, : త్రివిధ దళాలకు 2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలను ప్రదానం చేశారు. బుధవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో 30 మంది అధికారులకు పరమ విశిష్ట సేవా పతకాలు, ఐదుగురికి ఉత్తమ యుద్ధ సేవా పతకాలు, 57 మందికి అతి విశిష్ట సేవా పతకాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. పరమ విశిష్ట సేవా పతకం, నౌ సేనా మెడల్ పొందిన వారిలో ఏపీలోని తెనాలికి చెందిన వైస్ అడ్మిరల్ శ్రీనివాస్ వెన్నం ఉన్నారు.

## మృతుల సంఖ్య గురించి ఇప్పుడే చెప్పలేం: డీకే శివ కుమార్



Jun 05, 2025, RCBజయోత్సవాల్లో విషాద ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. "నగర పోలీస్ కమిషనర్‌తో మాట్లాడాను. ఈ ఘటనలో ఎంతమంది చనిపోయారో ఇప్పుడే చెప్పలేం. లక్షలాది మంది అభిమానులు వచ్చారు. పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం" అన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో 11మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

## రేపటి తరాన్ని కాపాడుకుందాం

### ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



ఏఐఎస్ఎఫ్ స్టూడెంట్ యూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన ఆకాష్ నాయక్ బృందం. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి అని పిలుపు నిచ్చారు ఏఐఎస్ఎఫ్ స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని వేపకుచ్చ తాండాలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ..చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయని,చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో ఆక్సిజన్ పెట్టుకునే పరిస్థితి వస్తుందని అన్నారు. కాలుష్యాన్ని నియంత్రణ చేసుకోకపోవడం అనేక రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని చెప్పారు. మనకు అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ఇంటికో మొక్కను నాటాలన్నారు. రేపటి తరాన్ని కాపాడాలని ఇప్పటినుంచి చిన్న పిల్లలను కూడా పర్యావరణ అవేర్నెస్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పాండు, నరేష్, శివ, చరణ్, రిత్విక్, గోళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే



షాద్ నగర్ పట్టణంలో కుంట్ల నారాయణ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జాకారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, ఓ బి సి తాలూకా చైర్మన్ చంద్ర శేఖర్ కుమార్తె వివాహానికి నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మహిళా నాయకురాలు అనసూయ, పిట్టల రజిత తదితరులు.

# ప్రకృతిని రక్షించుకుందాం

### భవిష్యత్తును కాపాడుకుందాం - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్



ప్రపంచ వన మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీత హాజరైన మాజీ ఎంపీటీసీ చెంది తిరుపతి రెడ్డి ప్రకృతిని రక్షించి భవిష్యత్తును కాపాడుకోవాలంటే మొక్కలు ప్రతి ఒక్కరు తప్పకుండా నాటాలని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ పిలుపునిచ్చారు.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో తిరుమల కాలనీ పార్కులో ప్రపంచ వన మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటిన షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీత, మాజీ ఎంపీటీసీ చెంది తిరుపతి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు. ఈ సందర్భంగా పట్టణంలోని న్యూ సిటీ కాలనీ తోపాటు పలు విధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలని చెత్తాచెదారాన్ని మున్సిపాలిటీకి సంబంధించిన ఆటోలలో వేయాలని కోరారు. వాణిజ్యసముదయ యజమానులు అందరూ వృత్తి వ్యాపార నోటీసులు తీసుకోవాలని అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త పై కమిషనర్ సునీత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు

## పీఎస్ లో యువకుడి మృతి: తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో యువకుడి మృతిస్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్‌తెలంగాణ ప్రభుత్వానికి, డీజీపీకి నోటీసులు జారీపోలీసుల వేధింపులే మృతికి కారణమని మీడియా కథనాల ప్రస్తావనరెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశంహైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువకుడు మృతి చెందిన ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఈ దురదృష్టకర సంఘటనకు సంబంధించి మీడియాలో వెలువడిన కథనాలను సుమోటోగా స్వీకరించిన కమిషన్, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పోలీసుల వేధింపుల కారణంగానే ఆ యువకుడు ప్రాణాలు కోల్పోయినట్లుగా పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ, ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, డీజీపీని ఆదేశించింది. ఈ నోటీసులకు రెండు వారాల్లోగా స్పందించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, తీసుకున్న చర్యలపై వివరణ ఇవ్వాలని




ఎన్‌హెచ్‌ఆర్‌సీ స్పష్టం చేసింది. యువకుడి మృతికి దారితీసిన పరిస్థితులు, పోలీసులపై వచ్చిన ఆరోపణలపైన లోతైన విచారణ జరిపి, వాస్తవాలను నివేదించాలని కోరింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సొంతింటి కల సాకారం



22వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అర్జున్ లక్ష్మణ్ ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచనామాన్యుడి సొంతింటి కలను సాకారం చేసేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని షాద్నగర్ మున్సిపాలిటీ 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అర్జున్ లక్ష్మణ్ అన్నారు. వార్డుకు సంబంధించిన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సువర్ణ, కళమ్మ,జాఫర్, పద్మలను నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సామాన్యుడి సొంతింటి కల సాకారం కానుందని సంతోషం వ్యక్తం చేశారు....అర్హులైన ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు.

## స్వయం ఉపాధితో వ్యాపారవేత్తగా ఎదుగొచ్చు

### బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్

షాద్ నగర్ లో బ్రాండ్ కలెక్షన్ ఫుట్వేర్ స్టార్, శ్రీ వెంకటరమణ మోటార్స్ షాపులను ప్రారంభించిన మురళీకృష్ణ యాదవ్ స్వయం ఉపాధితో వ్యాపారవేత్తగా ఎదగడంతో పాటు తోటి వారికి ఉపాధిని కల్పించేందుకు అవకాశాలు ఉంటాయని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని శరణబసప్ప కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాండ్ కలెక్షన్ ఫుట్వేర్, శ్రీ వెంకటరమణ మోటార్స్ సర్వీసింగ్ షాప్ లను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో మనం నిర్వహించే వృత్తిలో నైపుణ్యం, క్రమశిక్షణ ఉంటే మనం ఎంచుకున్న రంగంలో ఖచ్చితంగా రాణించగలమని అభిప్రాయపడ్డారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో వ్యాపారవేత్తలుగా ఎదుకోవచ్చని చెప్పారు. బ్రాండ్ కలెక్షన్ ఫుట్వేర్, శ్రీ వెంకటరమణ మోటార్ వర్క్ షాప్ లను ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, నాణ్యమైన సేవలను అందించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ



మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకట్రాం రెడ్డి, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, రవి గౌడ్, యాదయ్య నాయకులు జిల్లేడు వెంకటేష్, అంచ రాజు తదితరులు పాల్గొన్నారు..

### పేదింటి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్



షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిదిలోని రాయికల్ గ్రామ నివాసులు బ్యాగరి అంజయ్య మరియు యాదమ్మల ఏకైక కుమార్తె స్వాతి వివాహానికి 15000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన కుమ్మరి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అంతయ్య, యాదగిరి, చెన్నయ్య, చిన్నయ్య, జగదీష్ పాల్గొన్నారు.

# ట్రంప్ ఆంక్షల వేళ

## అంతర్జాతీయ విద్యార్థులకు ఆకర్షణీయంగా యూఏఈ!




అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ఆంక్షలుప్రపంచ దేశాల విద్యార్థులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా యూఏఈఅత్యంత భద్రత, తక్కువ ఫీజులు, నాణ్యమైన విద్య యూఏఈ ప్రధాన ఆకర్షణలుప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో యూఏఈ విద్యాసంస్థలు భాగస్వామ్యాలుప్రపంచ ఉన్నత విద్యా రంగంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దశాబ్దాలుగా అంతర్జాతీయ విద్యార్థులకు స్వర్గధామంగా భావించిన అమెరికా, మారుతున్న భౌగోళిక రాజకీయ సమీకరణాలు, కఠిన వీసా నిబంధనల కారణంగా క్రమంగా తన ఆకర్షణను కోల్పోతోంది. డొనాల్డ్ ట్రంప్ వంటి నేతల విధానాలు, "జాతీయ భద్రత" పేరుతో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై ఆంక్షలు విధించడం, ప్రతిభ కంటే పాస్‌పోర్ట్‌కు ప్రాధాన్యతనివ్వడం వంటి పరిణామాలు ఆసియా, ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాల విద్యార్థులను ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూసేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఉన్నత విద్యకు నూతన గమ్యస్థానంగా వేగంగా రూపుదిద్దుకుంటోంది.ఒకప్పుడు కేవలం చమురు నిల్వలు, ఆకాశహర్మ్యాలు, షాపింగ్ మాల్స్‌కు ప్రసిద్ధి చెందిన యూఏఈ, ఇప్పుడు విద్యా రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. విద్యారంగంలో భారీగా పెట్టుబడులు పెడుతూ, అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ప్రపంచ స్థాయి పోటీతత్వంతో పశ్చిమ దేశాలకు దీటైన ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. అబుదాబిలోని ఖలీఫా విశ్వవిద్యాలయం, అల్ ఐన్‌లోని యూఏఈ విశ్వవిద్యాలయం, న్యూయార్క్ యూనివర్సిటీ అబుదాబి (ఎన్‌వైయూఏడీ) వంటి సంస్థలు అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో అనూహ్యంగా పైకి దూసుకువస్తున్నాయి. ఖలీఫా విశ్వవిద్యాలయం ప్రపంచంలోని టాప్ 250 సంస్థల్లో ఒకటిగా నిలవడం, ఎన్‌వైయూఏడీ టాప్ 30లో స్థానం సంపాదించడం ఇందుకు నిదర్శనం.

యూఏఈ విశ్వవిద్యాలయాలు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు, ఆర్కిటెక్చర్ నుంచి ఆర్ట్ హిస్టరీ వరకు అన్ని రంగాలలోనూ ఆంగ్ల మాధ్యమంలో డిగ్రీలను అందిస్తున్నాయి. స్టెమ్ విద్యార్థులకు అత్యున్నత స్థాయి ప్రయోగశాలలు, టెక్ సంస్థలతో భాగస్వామ్యాలు... బిజినెస్ విద్యార్థులకు అంతర్జాతీయ ఆర్థిక కేంద్రంలో చదువుకునే అవకాశం... లిబరల్ ఆర్ట్స్ విద్యార్థులకు పాశ్చాత్య బోధనా పద్ధతులతో కూడిన గ్లోబల్ క్యాంపస్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.పశ్చిమ దేశాలతో పోలిస్తే యూఏఈ అనేక ప్రయోజనాలను అందిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశాల్లో ఒకటిగా పేరుపొందిన యూఏఈలో నేరాల రేటు చాలా తక్కువ. అమెరికా, యూకే వంటి దేశాల్లోని కళ్లు చెదిరే ట్యూషన్ ఫీజులతో పోలిస్తే ఇక్కడ విద్యా వ్యయం చాలా తక్కువ. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో వార్షిక ఫీజు సుమారు 8,000–14,000 డాలర్లు ఉండగా, ప్రైవేటు సంస్థల్లో 30,000 డాలర్ల వరకు ఉంటుంది. ప్రతిభావంతులైన విద్యార్థులకు అనేక ప్రభుత్వ, ప్రైవేటు స్కాలర్‌షిప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. త్యాధునిక క్యాంపస్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సుసంపన్నమైన గ్రంథాలయాలు, పరిశోధనా ప్రయోగశాలలు విద్యార్థులకు ఉత్తమ అభ్యాస వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. 70కి పైగా దేశాల నుంచి వచ్చిన విద్యార్థులతో కూడిన బహుళ సాంస్కృతిక వాతావరణం, ప్రపంచ దృక్పథాన్ని అందిస్తుంది. భారతదేశానికి సమీపంలో ఉండటంతో పాటు, ఆసియా, ఆఫ్రికా, ఐరోపా దేశాలకు కూడలిగా యూఏఈ భౌగోళికంగానూ అనుకూలమైనది.కేవలం చదువుకే పరిమితం కాకుండా, విద్యార్థి క్లబ్‌లు, క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు, ఆవిష్కరణల పోటీలతో క్యాంపస్ జీవితం చైతన్యవంతంగా ఉంటుంది. అనేక యూఏఈ సంస్థలు అమెరికా, యూకే, ఫ్రెంచ్, ఆస్ట్రేలియన్ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం కలిగి, ద్వంద్వ డిగ్రీలు, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లను అందిస్తున్నాయి.రాజకీయ అనిశ్చితి, వీసా సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులకు యూఏఈ ఒక ఆశాకిరణం. తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి విద్య, భద్రమైన వాతావరణం, ఉజ్వల భవిష్యత్తును ఆశించే భారతీయ విద్యార్థులతో పాటు, ఇతర దేశాల వారికి కూడా యూఏఈ ఒక ఆకర్షణీయమైన, తెలివైన ఎంపికగా ఎదుగుతోంది.

# కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల పదవులు ఇవ్వాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే సి.ప్రతాప్ రెడ్డి తదితర ముఖ్య నేతలకు అవకాశం కల్పించాలని వినతి నియోజకవర్గంలో మరి కొంతమంది నేతల పేర్లు సిఫార్సు చేసిన ఎమ్మెల్యే షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ముఖ్యమైన నాయకులను కార్పొరేషన్ చైర్మన్ మరియు రాష్ట్ర కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా నియమించాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధిష్టానాన్ని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే శంకర్ వినతి పత్రాన్ని సమర్పించారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఇలాంటి గ్రూపు రాజకీయాలు లేని పార్టీగా అందరూ కలిసి ఐకమత్యంగా గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమస్యగా పనిచేసి మెజార్టీ సాధించారని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏదైనా కార్పొరేషన్‌లో చైర్మన్ పదవికి తాము సూచించిన నాయకులకు నియామకం కోసం వినతి పత్రం ద్వారా అధిష్టానానికి సూచించారు. ఇందులో ముఖ్యంగా కార్పొరేషన్ చైర్మన్ పదవుల జాబితాలో స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి సీనియర్ నేత మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు అగిరు రవి కుమార్ గుప్తాలకు సామాజిక న్యాయం ప్రకారం కార్పొరేషన్ పదవులు కేటాయించాలని మీనాక్షి నటరాజన్ కు తెలియజేశారు. అదేవిధంగా తన నియోజకవర్గం నుండి మరికొందరు అంకితభావంతో ఉన్న నాయకులను వివిధ రాష్ట్ర కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా నియమించడం కోసం సదరు నాయకుల పేర్లను పరిశీలించాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విధేయతను ప్రదర్శించారనీ మరియు 2023 అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించారనీ సమాజానికి సేవ చేయడం పట్ల వారి అంకితభావం మరియు నిబద్ధత వారిని ఈ ముఖ్యమైన పదవులకు అర్హులైన అభ్యర్థులను చేస్తాయనీ వినతి పత్రంలో అధిష్టానానికి సూచించారు. నియోజకవర్గంలోని కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్టూరి జగదీశ్వర్ (బలిజ)జానంపేట నాగమణి (ముధిరాజ్),మహమ్మద్ ఇబ్రహీం,(మైనారిటీ) రాయికంటికృష్ణా రెడ్డి (రెడ్డి)జరుపుల నెహ్రూ నాయక్ (లంబాడా), బాదేపల్లి సిద్ధార్థ ఎస్సీ (మాదిగ), జిల్లెళ్ల రాం రెడ్డి (ఓసి) ల పేర్లను పరిశీలించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభ్యర్థించారు. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారాద్యంలో నియోజకవర్గంలో పార్టీ తిరుగులేని అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి పార్టీకి ఒక మంచి పేరు తీసుకువస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము సూచించిన విధంగా అధిష్టానం తగిన సామాజిక న్యాయం చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు..


# రఫేల్ విమానాల అంశంలో కీలక ముందడుగు

## ఇక హైదరాబాద్‌లో విడిభాగాల తయారీ




రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన భాగాల తయారీపై ఒప్పందంటాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్ మధ్య డీల్‌హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల ఉత్పత్తి2028 ఆర్థిక సంవత్సరం నాటికి తయారీ ప్రారంభం లక్ష్యంఫ్రాన్స్ వెలుపల రఫేల్ విడిభాగాల తయారీ ఇదే మొదటిసారిభారత రక్షణ రంగంలో స్వావలంబన దిశగా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో మరో ముందడుగు పడింది. భారత వైమానిక దళానికి వెన్నెముకగా ఉన్న రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన అత్యంత కీలకమైన భాగాలను ఇకపై హైదరాబాద్‌లో తయారు చేయనున్నారు. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్) మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన విడిభాగాలను హైదరాబాద్‌లోని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్లాంట్‌లో ఉత్పత్తి చేస్తారు. రఫేల్ విమాన భాగాలను ఫ్రాన్స్ వెలుపల తయారు చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఏరో స్పేస్ రంగంలో భారతదేశం సాధిస్తున్న ప్రగతికి, పెరుగుతున్న తయారీ సామర్థ్యానికి ఈ ఒప్పందం ఒక నిదర్శనంగా నిలుస్తుంది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ విడిభాగాల ఉత్పత్తిని ప్రారంభించాలని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం అవసరమైన ఏర్పాట్లను సంస్థ వేగవంతం చేయనుంది. ఈ సందర్భంగా డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ మాట్లాడుతూ, "భారత్‌లో మా కార్యకలాపాలను మరింత విస్తరించడంలో ఇది ఒక నిర్ణయాత్మక ముందడుగు. భారత రక్షణ రంగానికి మా సేవలను అందించే అవకాశాన్ని మరింతగా పెంచుతున్నందుకు సంతోషిస్తున్నాం. ఈ నిర్ణయం ద్వారా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది" అని తెలిపారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) సీఎండీ సుకరన్ సింగ్ ఈ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. "భారత రక్షణ రంగ చరిత్రలో ఇది ఒక మైలురాయి వంటిది. డసో ఏవియేషన్‌తో కుదిరిన ఈ ఒప్పందం, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ తయారీ నైపుణ్యాలను, సామర్థ్యాలను మరోసారి ప్రపంచానికి తెలియజేస్తుంది. భారతదేశ వైమానిక, రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఛైర్మన్ జాకారం చంద్రశేఖర్ కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ పట్టణంలో కుంట్ల నారాయణ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జాకారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చంద్ర శేఖర్ కుమార్తె వివాహానికి నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ ఎంపీటీసీలు చెంది తిరుపతి రెడ్డి,కె కె కృష్ణ, కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నర్సిం లు తదితరులు ఉన్నారు..

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

## షాద్ నగర్ ఆర్డిఓ ఎన్ఆర్ సరిత



మొగలిగిద్ద గ్రామంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమం భూ సమస్యల పరిష్కారానికి ప్రజల భారీ స్పందన బూర్గులలో డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో సదస్సు బండ్ల బాట పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసిన గ్రామస్తులు భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారమవుతుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్డిఓ ఎన్ఆర్ సరిత పేర్కొన్నారు. గురువారం ఫరూక్ నగర్ మండలంలోని మొగలిగిద్ద గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును తహసీల్దార్ పార్థసారథితో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సరిత మాట్లాడుతూ భూభారతి నూతన చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ఎక్కువగా ప్రజలు తప్పుల సవరణలు, విరాసత్, ఇతర అంశాల విషయంలో రెవెన్యూ సదస్సులను సంప్రదిస్తున్నారని ఆర్డీవో పేర్కొన్నారు. సదస్సులను పరిష్కారం అయ్యే అంశాలను ఇక్కడే పరిష్కరించి ప్రొసీడింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఆ తర్వాత ఇతర ప్రక్రియలలో భాగంగా సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తామని ఆర్డీవో తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా ప్రజల స్పందన బాగుందని అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్థసారధి సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజల వద్దకే రెవెన్యూ సదస్సులు**

**డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ వెల్లడి**

**బూర్గులలో బండ్లబాట పునరుద్ధరణ కోసం దరఖాస్తు**

ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం మండల డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుకు రైతులు పలు సమస్యలు అధికారి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని మామిడికుంట చెరువుకు సంబంధించిన 50 ఎకరాల చెరువుకి బాట లేకపోవడంతో రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారనీ దీనితో గ్రామానికి సంబంధించిన ఆయకట్టు రైతులు గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి పోచయ్య, కాశిరెడ్డిగూడ తొలి సర్పంచ్ దీనా శంకర్ యాదవ్, మాజీ సర్పంచ్ పరశురాం, మాజీ వార్డు సభ్యులు ఎల్లయ్య, వెంకటయ్య గౌడ్, పోలె శ్రీహరి రైతులు కలిసి డిప్యూటీ తాసిల్దార్ ఆనంద్ సింగ్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఆనంద్ సింగ్ మాట్లాడుతూ.. రైతులు మరియు ప్రజలకు ఉన్న రెవెన్యూ సమస్యల పట్ల అవగాహనతోని గ్రామాలకు మీ మధ్యకి వచ్చి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు మామిడికుంట చెరువుకు బాటకు సంబంధించి మీరు వినతిపత్రం ఇస్తే ఐ అవకాశాలను పరిశీలించి బాటను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. రైతుల సమస్యను తెలియజేయంగనే ఓపికతో విని సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన డిప్యూటీ ఎమ్మార్వోకు రైతులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

## జేత్రం తండా గ్రామ గిరిజన ప్రజలకు బోరు మోటార్ సామాగ్రిని అందజేసినఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి చేగుం ట మండలం జేత్రం తండా గ్రామంలో గిరిజన ప్రజలకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి గారు తన సొంత ఖర్చులతో 1 లక్ష రూపాయల సామాగ్రిని తాండ గిరిజన వాసులకు బోరు మోటర్ ని అందజేశారు.. ఈ సందర్భంగా గిరిజన గ్రామస్తులు, మేము చెప్పిన వెంటనే, స్పందించి మాకు బోరు మోటర్ అందించి మా దాహం తీర్చిన, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం 6-6-2025



# కార్యకర్త కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే అంజన్న



సౌదీలో మృతి చెందిన కార్యకర్త విస్లావత్ బాబ్యు మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించేందుకు అన్ని తానై చూసుకున్న వై. అంజయ్య యాదవ్ నిన్న అర్ధరాత్రి హేమ్లా నాయక్ తండాకు మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి గత నెల 27న సౌదీలో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త విస్లావత్ బాబ్యు మృతి విషయం తెలిసిన వెంటనే విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడిన కేటీఆర్ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ లు అండగా నిలిచారని తెలిపిన బాబ్యు కుటుంబ సభ్యులు గత వారం రోజులుగా మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించేందుకు వై. అంజయ్య యాదవ్ చేసిన కృషిని కొనియాడిన మండల కార్యకర్తలుబతుకుదెరువు కోసం సౌదీ అరేబియాకు వెళ్ళి గుండెపోటుతో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అండగా నిలిచారు. గత నెల 27న జిల్లేడు చౌదరిగూడ మండలం వాచ్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని హేమ్లు నాయక్ తండాకు చెందిన విస్లావత్ బాబ్యు సౌదీ అరేబియాలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రవి, కిషన్ నాయక్, వినోద్ నాయక్, రామ్ చరణ్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్, పాండు నాయక్ ద్వారా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కి మృతికి గల కారణాలు తెలియజేసి, మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే గారు తక్షణమే స్పందించి కార్యకర్త మృతి చెందిన విషయాన్ని మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించే విధంగా విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రక్రియ విధానాలను దగ్గరుండి చూసుకున్నారు. నిన్న అర్ధరాత్రి మృతదేహం శంషాబాద్ ఎయిర్పోర్టుకు వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎయిర్ పోర్ట్ లో ప్రభుత్వ నిబంధన ప్రకారం మృతదేహాన్ని బాబ్యు కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రక్రియను పూర్తి చేశారు. మృతి చెందిన నాటి నుంచి మృతదేహాన్ని ఎయిర్పోర్ట్ కు తెప్పించేవరకు అంజయ్య యాదవ్ చేసిన చొరవ ఆదర్శనీయమని మండల కార్యకర్తలు కొనియాడుతున్నారు. మృతి చెందిన కార్యకర్త కుటుంబ సభ్యులు సైతం అంజయ్య యాదవ్ చేసిన సహాయాన్ని మర్చిపోలేని, మాజీ మంత్రి కేటీఆర్ తో పాటు అంజయ్య యాదవ్ మా కుటుంబానికి అండగా నిలిచారని చెప్పారు. సగటు కార్యకర్త కుటుంబం కోసం ఓ నాయకుడిగా అంజయ్య యాదవ్ వ్యవహరించిన తీరు మర్చిపోలేనిదని, దుఃఖంలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం గొప్ప విషయమని పలువురు అభిప్రాయపడ్డారు..

# వైద్య సిబ్బంది బదిలీలు, కౌన్సిలింగ్‌పై కార్యాచరణ సూత్రాలు

## దంపతులు ఒకే చోట పనిచేసేలా వెసులుబాటు

వైద్యారోగ్య శాఖలో సాధారణ బదిలీ ప్రక్రియలో ఐచ్ఛిక స్థానాల ప్రాధాన్యతలు తెలియజేసే గడువు నేటితో (బుధవారం) ముగిసినందున తదుపరి కౌన్సిలింగ్ తో పాటు బదిలీలు చేపట్టాల్సిన ప్రక్రియపై మంత్రిత్వ శాఖ స్పష్టతనిచ్చింది. ఈ విషయంపై ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు అందరు విభాగాధిపతులతో బుధవారంనాడు రెండు గంటల పాటు చర్చించి రూపొందించిన కార్యాచరణ సూత్రాలకు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు.

జిల్లా స్థాయి నుంచి విభాగాధిపతుల వరకు ఈ బదిలీ ప్రక్రియలో పాల్గొనే అధికారులంతా ఒకే స్పష్టమైన అవగాహనతో బదిలీలపై ఆయా స్థాయిల్లో పారదర్శకంగా, సహేతుకమైన నిర్ణయాల్ని తీసుకునేందుకు ఈ సూచనల్ని రూపొందించారు.

**బుధవారంనాడు రూపొందించిన కార్యాచరణ సూచనలు**

1) ప్రస్తుతం ఒకే చోట పనిచేస్తున్న దంపతుల్లో ఒకరైనా అదే చోట ఐదేళ్లలోపు పనిచేసి ఉంటే వారిని అదే చోట కొనసాగించవచ్చు2) బదిలీల నిర్ణయాల్లో మొదట ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసిన వారి బదిలీ స్థానాలపై నిర్ణయాన్ని తీసుకోవాలి3) ఆ తరువాత 2 నుండి ఐదేళ్లలోపు ఒకే చోట పనిచేసిన వారి బదిలీలపై వారి ఐచ్ఛికాల్ని బట్టి కొత్త స్థానాలపై నిర్ణయాలు తీసుకోవాలి4) ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి వారు సూచించిన స్థానాల్లో పోస్టింగ్ లభించకపోతే వారికి కౌన్సిలింగ్ చేపట్టాలి5) 2 నుండి ఐదేళ్ల లోపు ఒకే చోట పనిచేసి, వారు కోరుకున్న చోట బదిలీ దొరకకపోతే వారిని ప్రస్తుత స్థానాల్లో కొనసాగించాలి6) కాంట్రాక్టు నియామకాలతో రెగ్యులర్ పోస్టుల్లో పనిచేస్తున్న వారు ప్రస్తుతానికి యథావిధిగా కొనసాగుతారు. ఆ రెగ్యులర్ స్థానాలు ఖాళీలుగా పరిగణించబడవు

**ప్రకటించని ఖాళీ స్థానాలు**

వివిధ విభాగాల్లో వివిధ స్థాయిల్లో ప్రస్తుత సాధారణ బదిలీల నిమిత్తం ప్రకటించని ఖాళీల గురించి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు వాకబు చేశారు. ఇందుకు స్పందిస్తూ విభాగాధిపతులు (హెచ్వోడీలు) తెలిపిన వివరాలు

1) వైద్య కళాశాలల్లో జాతీయ వైద్య సంఘం( ఎన్ ఎంసి) నిబంధనల మేరకు వైద్య అధ్యాపకులను కొనసాగించేందుకు కొన్ని ఖాళీలను చూపలేదు2) పిపిపి విధానంలో నిర్వహించాల్సిన వైద్య కళాశాలల్లో గతంలో నియమించిన వారిని రీడిప్లాయ్‌మెంట్ చేయాల్సిన అవసరాల దృష్ట్యా మరికొన్ని ఖాళీలను ప్రకటించలేదుఒకే చోట ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన దాదాపు అందరికీ కొత్త స్థానాల్లో బదిలీ చేసే వీలుంటుందని, అలా కుదరని కొన్ని సందర్భాల్లో తగు కారణాల్ని పరిశీలించి నిర్ణయాన్ని తీసుకుంటామని శ్రీ కృష్ణబాబు తెలిపారు.

# నాటు కోళ్ల షెడ్డుపై కుక్కల దాడి

## కుక్కల నోట్లో పడి 250 కోళ్లు మృత్యువాత - రూ. 2 లక్షలకు పైగా నష్టం

## నందిగామ మండలం రంగాపూర్‌లో ఘటన - మృగశిర కార్తెకు ముందు నాటు కోళ్ల పెంపకం రైతుకు కన్నీళ్లు



నాటు కోడి మాంసం రుచి చూసిన వారు వదలరు. నాటు కోడి గుడ్లు, మాంసం బలవర్ధకమైనది. కాబట్టి దీనికి ఎక్కువ డిమాండ్ ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా పెంచుతుంటారు. ఇళ్ల ముంగిటే నాటు కోళ్ళు తిరుగుతుంటాయి. ప్రస్తుతం వ్యాపార దిశగా సాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో నాటు కోళ్ల పెంపకాలు సాగిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ఓ నాటు కోళ్ళ పెంపకం దారుడికి చెందిన 250 నాటు కోళ్ళ కుక్కల దాడికి చనిపోయాయి. రంగాపూర్ గ్రామానికి చెందిన వనపల్లి మల్లేష్ ఓ షెడ్డులో నాటు కోళ్ల పెంపకాన్ని చేపట్టారు. షెడ్డులో దాదాపు 20 కి పైగా నాటు కోళ్లను పెంచి వాటిని మృగశిర కార్తెను పురస్కరించుకొని మార్కెట్లో మంచి డిమాండ్లు అమ్మేందుకు పోషణ చేపట్టారు. అయితే రాత్రి ఏం జరిగిందో తెలియదు కానీ షెడ్డులోకి కుక్కలు ప్రవేశించి మొత్తం నాటు కోళ్లను దొరికినవి దొరికినట్టుగా కొరికి చంపాయి. మరికొన్ని కోళ్లు బయటికి తప్పించుకో వాటిని కూడా వెంటాడు వేటాడి చంపేశాయి. దీంతో కోళ్ళ కళేబరాలు పలుచోట్ల చిందరవందరగా పడిపోయాయి. ఎంతో కష్టపడి నాటు కోళ్లు పెంచుతున్న వనపల్లి మల్లేష్ కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈనెల 8న మృగశిర కార్తె కోసం ఈ కోళ్ల డిమాండ్ చాలా ఉంటుంది. ఇప్పుడు ఉన్నఫలంగా దాదాపు రెండు లక్షలకు పైగా విలువైన నాటు కోళ్లు కుక్కల పాలు కావడంతో వనపల్లి మల్లేష్ గుండెలవిసేలా బోరున విలపిస్తున్నారు. ఎంతో కష్టపడి పెంచుకున్న కోళ్లు ఇలా కుక్కల దాడికి బలి కావడం పట్ల ఆర్థికంగా నష్టపోయాడు.మార్కెట్లో నాటు కోళ్లకు ఎల్లప్పుడు డిమాండ్ ఉంటుంది అయితే మృగశిర కార్తె ముందు మరింత ఎక్కువ డిమాండ్ వీటికి ఉంటుంది. పొట్టేలు, మేకపోతు మాంసం కిలో రూ. 800 ఉంటే నాటు కోడి మాంసం కిలో రూ. 600 లకు విక్రయిస్తున్నారు. ఒక కోడి దాదాపు ఎనిమిది వందలకు పైమాటే ఉంటుంది. కనీసం వీటి బరువు కిలోనరకు పైగా తూగుతుంది

# కేసులో సీజైన గంజాయి అమ్మకం

**గంజాయి కేసులో తాండూర్ ఎక్సైజ్ కానిస్టేబుల్**
**తనిఖీల్లో పట్టుకున్న షాద్ నగర్ పోలీసులు**
**1.5 కిలోల గంజాయి పట్టివేత**
**షాద్ నగర్ సిఐ విజయకుమార్ వెల్లడి**




షాద్ నగర్ లో పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ యువకుడిని అదుపులోకి తీసుకోగా అతని వద్ద కిలోన్నర గంజాయి లభించింది.. తీగ లాగితే డొంక కదిలినట్టు తాండూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ అయిన గంజాయిని బయటికి తీసి ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ దీనిని తన బంధువు ద్వారా విక్రయించేటపు తీసుకు వెళుతుండగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంచలన సంఘటన వివరాలను షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ గురువారం ఈ కేసుకు సంబంధించిన విషయాలు మీడియాకు వెల్లడించారు. ఈనెల 4వ తేదీన పట్టణంలోని ఫరూక్ నగర్ యాదవ కాలనీ ఈద్గా వద్ద స్థానిక ఎస్సై దేవరాజ్ వాహనాల తనికీ చేస్తుండగా అంజద్ (32) అనే యువకుడు చేతిలో కవర్ తీసుకొని అనుమానాస్పదంగా వెళుతుండగా పోలీసులు అతని వద్ద సోదా చేశారు. చేతి కవర్ లో గంజాయి వాసనను పసిగట్టి ఎస్సై దేవరాజ్ తదితర సిబ్బంది అతని అదుపులోకి తీసుకున్నారని సిఐ విజయ్ కుమార్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా తాండూర్ ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గులాం సుల్తాన్ అహ్మద్ (52) సీజ్ చేసి ఉంచిన గంజాయిని బయటకు తీసి తన వరుసకు కుమారుడైన అంజద్ కు అమ్మాలని అందజేశాడని పోలీసులు పేర్కొన్నారు. ఈ గంజాయిని అమ్మే క్రమంలో అంజాత్ షాద్ నగర్ పోలీసులకు చిక్కినట్టు తెలిపారు. కంచె చేను మేసిన చందంగా తప్పుచేసి ఇరుక్కున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ గులాం సుల్తాన్ అహ్మద్, అంజద్ ఇద్దరురులను పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 75 వేల విలువగల ఈ గంజాయితోపాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని తన వరుసకు బాబాయి అయిన గులాం సుల్తాన్ అహ్మద్ తో కలిసి గంజాయి విక్రయాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ కేసును శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ సిఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై దేవరాజును అభినందిస్తూ వారికి తగిన రివార్డు కోసం పై అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని సిఐ విజయకుమార్ తెలిపారు..

# అమెరికాలో కేటీఆర్ అత్యుత్సాహం చిక్కులు తప్పవా?



బీఆర్ఎస్ ఎన్నారై విభాగం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడంతో అమెరికా వెళ్లిన కేటీఆర్ పై అక్కడ కేసు నమోదు అయ్యే అవకాశం కనిపిస్తోంది. డల్లాస్ లో అత్యుత్సాహంతో ఆయన చేసిన వ్యాఖ్యల కారణంగా వీసా రద్దయ్యే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.ట్రంప్ సెకండ్ టైం ప్రెసిడెంట్ అయ్యాక అస్సలు తగ్గడం లేదు. వలస విధానాల్లో దూకుడు కనబరుస్తున్నారు. అమెరికా ఫస్ట్ అంటూ విదేశీయుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నారు. వీటిపై అమెరికాలోనూ వ్యతిరేకత వస్తున్నా తగ్గడం లేదు ట్రంప్. ఇలాంటి సమయంలో ఆచితూచి మాట్లాడాల్సిన కేటీఆర్ అత్యుత్సాహంతో వ్యాఖ్యలు చేశారు.ఆ పార్టీ ఎన్నారై ప్రముఖులను ఆనందింపజేయడానికి కేటీఆర్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. అవే కేటీఆర్ మెడకు చుట్టుకునేలా ఉన్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. డల్లాస్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ సభలో కేటీఆర్ మాట్లాడుతూ'%తెలుగు రాష్ట్రాలు రెండు కాదని, డల్లాస్ పురంతో మూడు అయ్యాయని కామెంట్స్ చేశారు.లాగే, డల్లాస్ సమీపంలోని గుంటర్ ప్రాంతాన్ని గుంటూర్ అయిందని చెప్పుకొచ్చారు కేటీఆర్. ఈ వ్యాఖ్యలు అమెరికా సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అంటున్నారు. వీటిని అమెరికా సీరియస్ గా తీసుకుంటే కేటీఆర్ పై తప్పకుండా కేసు నమోదు అవుతుందని, వీసా క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంటుందని న్యాయనిపుణులు చెబుతున్నారు.

# ట్రంప్ క్యాప్పై 'నరేందర్ సరెండర్'.. కాంగ్రెస్ పోస్ట్ వైరల్




పాక్తో యుద్ధం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ విమర్శలు తీవ్రతరం చేసింది. తాజాగా సోషల్ మీడియాలో 'నరేందర్ సరెండర్' అని రాసి ఉన్న క్యాప్ ఫోటోను పోస్ట్ చేసింది. %హీరా-రూ% క్యాప్ను %ఖూ% అధ్యక్షుడు ట్రంప్ ప్రమేయంలో భాగంగా ధరిస్తారు. కాగా ట్రంప్ ఫోన్ చేసి 'నరేందర్ సరెండర్' అనగానే ప్రధాని మోదీ పాక్తో యుద్ధాన్ని విరమించారని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

# సిందూర్ మొక్క ప్రత్యేకత ఇదే!



పర్యావరణ దినోత్సవం సందర్భంగా %ఖలీ% నరేంద్ర మోదీ తన ఇంట్లో 'సిందూర్' మొక్కను నాటారు. అయితే ఈ మొక్క గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు. సిందూర్ కాయల నుంచి సేకరించిన విత్తనాలనే కుంకుమ తయారీలో వాడతారు. అందుకే దీన్ని 'సిందూర్' అంటారు. ఆ విత్తనాలను నీటిలో కలిపితే సహజంగానే ఎరుపు రంగు వస్తుంది. దీన్ని లిప్స్టిక్, నెయిల్ పాలిష్, ఫుడ్ కలర్స్, పెయింట్స్లోనూ ఉపయోగిస్తారు.

# లిక్కర్ స్కామ్ కేసుతో సంబంధం లేదు: చెవిరెడ్డి



AP: లిక్కర్ స్కామ్ కేసులో తనపై ఆరోపణలు రావడంతో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్రెడ్డి స్పందించారు. 'ఈ స్కామ్తో నాకు సంబంధం లేదు. మాది లిక్కర్ బాధిత కుటుంబం. లిక్కర్ అంటేనే భయపడే నేను ఆ డబ్బులు తీసుకుంటానా? గన్మెన్తో బలవంతంగా వాంగ్మూలం తీసుకున్నారు. చిన్నోళ్లను ఇబ్బంది పెట్టొద్దు. దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి' అని ప్రభుత్వాన్ని సవాల్ చేశారు.

# ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ప్రధాని మోదీ

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా



ప్రధాని నరేంద్ర మోదీ 200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఢిల్లీ సర్కారు నేతృత్వంలో ఈ బస్సులు తయారుచేసినట్టు తెలుస్తోంది. అంతకుముందు ప్రధాని మోదీ భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్ మొక్కను నాటారు. ఇక, దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, సినీ ప్రముఖులు కూడా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు.

# జేత్రం తండా గ్రామ గిరిజన ప్రజలకు బోరు మోటార్ సామాగ్రిని అందజేసిన

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి..... చేగుంట మండలం జేత్రం తండా గ్రామంలో గిరిజన ప్రజలకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి గారు తన సొంత ఖర్చులతో 1 లక్ష రూపాయల సామాగ్రిని తాండ గిరిజన వాసులకు బోరు మోటర్ ని అందజేశారు.. ఈ సందర్భంగా గిరిజన గ్రామస్తులు, మేము చెప్పిన వెంటనే, స్పందించి మాకు బోరు మోటార్ అందించి మా దాహం తీర్చిన, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

# విరామం లేకుండా గత కొద్ది రోజులుగా వరంగల్ ఈస్ట్

నియోజకవర్గంలో విస్తృతంగా కార్యక్రమాలకు హాజరు కావడం, ఈ రోజు(గురువారం) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు పీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొగ్రాంలో పాల్గొనడం... అటు తర్వాత సచివాలయంలో జరిగే క్యాబినెట్ సమావేశానికి హాజరు అయ్యేందుకు అవసరమైన డేటాను అధికారుల నుంచి సేకరిస్తున్న నేపథ్యంలో సకాలంలో ఆహారం తీసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలోనే మంత్రి కొండా సురేఖ గారు సచివాలయంలో స్వల్ప అస్వస్థతకు గురి అయ్యారు. అయితే, ఎటువంటి ఆందోళన అక్కర్లేదని వైద్యులు స్పష్టం చేశారు.అనంతరం అక్కడే వైద్యులు ప్రథమ చికిత్సను మంత్రి గారికి అందించారు. విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.. సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రి గారి చెంతకు వచ్చి పరామర్శించారు.కొద్ది సేపు మంత్రి గారి వద్దనే ఉండి ఆమె యోగక్షేమాలు సీఎం గారు వైద్యులను అడిగి తెలుసుకోగా... ఒకటి, రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని వైద్యులు ముఖ్యమంత్రి గారికి చెప్పారు. కాగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని, ఇంటికి వెళ్ళి రెస్టు తీసుకోవాలని మంత్రి సురేఖ గారికి సీఎం గారు సూచించారు.ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ గారు విశ్రాంతి తీసుకునేందుకు తన హైదరాబాద్ నివాసానికి వెళ్ళారు.కాగా, ఈ విషయం మీద తన వరంగల్ ఈస్ట్ నియోజకవర్గవాసులు, జిల్లాకు చెందిన వారు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. గత కొన్ని రోజులు బిజిబిజి షెడ్యూల్ నేపథ్యంలో ఆహారం సకాలంలో తీసుకోకపోవడంతోనే ఇబ్బంది తలెత్తిందని సురేఖ గారు చెప్పుకొచ్చారు.ప్రస్తుత పరిస్థితుల సందర్భంగా తన ఆరోగ్య నిమిత్తం వాకబు చేసిన మిత్రులు, సోదరులందరికీ మంత్రి సురేఖ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రైతులకు ఎమ్మెల్యే వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారంరంగంపేట ఎంపిడివో కార్యాలయం వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 22 మంది రైతులకు సబ్సిడీ ద్వారా రూ.19 లక్షల 20 వేల విలువైన ఎనిమిదివివిధ వ్యవసాయ యంత్ర పరికరాలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు.అనంతరం అనపర్తి శివారు కొత్తూరు లో రూ.9 లక్షల 30 వేలుతో కమ్యూనిటీ హాలులో నిర్మించిన వంటశాల ఎమ్మెల్యే నల్లమిల్లి,నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు





.రూ.రెండు లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.రూ.21 లక్షల వ్యయంతో నిర్మించే సిసిరోడ్ కు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు (శ్రీను),కర్రి వెంకటరామారెడ్డి,వారా కుమారి,జెడ్పిటీసీ కర్రి శేషారత్నం,కర్రి సూర్యనారాయణరెడ్డి (సూరి),ఓగిరెడ్డి సత్తిబాబు, ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు,కార్యకర్తలు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

**తెలుగువెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** హైదరాబాద్‌లోని సెక్రటిరియేట్‌లో నియోజకవర్గానికి చెందిన సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను గురువారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినా రాయణ అందజేశారు. అశ్వారావుపేట ని ని దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే జారె మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో



అనారోగ్యంతోప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245 అప్లికేషన్లను స్వయంగా అధికారులకు గురువారం అందజేశారు. సంబంధిత బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను ఈ సందర్భంగా జారె కోరారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని పేర్కొన్నారు.

# ఎవరీ 'మేడమ్ ఎన్' భారత ఇన్‌ఫ్లుయెన్సర్లకు వల!




పాక్ ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకురాలు నోషాబా షెహజాద్ ఐఎస్ఐ ఏజెంట్‌గా గుర్తింపుభారత సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను గూఢచారులుగా మార్చేందుకు యత్నందేశవ్యాప్తంగా 500 మందితో స్లీపర్ సెల్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ప్లాన్‌ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయం వీసా విభాగంలో కీలక జోక్యంయాత్రికుల నుంచి భారీగా వసూళ్లు, నిధులు పాక్ ప్రచారానికి వినియోగంపాకిస్థాన్‌కు చెందిన ఓ మహిళా వ్యాపారవేత్త, భారతీయ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను తన దేశానికి రప్పించి, వారిని గూఢచారులుగా మార్చేందుకు పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ (ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్)కు సహకరిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. లాహోర్‌లో 'జైయానా ట్రావెల్ అండ్ టూరిజం' పేరుతో ఓ ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్న నోషాబా షెహజాద్ అనే మహిళ ఈ కుట్రలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.ఐఎస్ఐ వర్గాల్లో 'మేడమ్ ఎన్' అనే కోడ్‌నేమ్‌తో పిలువబడే నోషాబా షెహజాద్, ఇటీవల అరెస్ట్ అయిన జ్యోతి మల్హోత్రా వంటి పలువురు భారతీయ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు పాకిస్థాన్ పర్యటనలకు ఏర్పాట్లు చేసిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత్‌లో సుమారు 500 మందితో కూడిన భారీ స్లీపర్ సెల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఆమె పనిచేస్తున్నట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. ఈ స్లీపర్ సెల్ సభ్యులు సాధారణ పౌరుల్లా కలిసిపోయి, రహస్యంగా కార్యకలాపాలు సాగించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలుస్తోంది.నోషాబా షెహజాద్ భర్త పాకిస్థాన్ సివిల్ సర్వీసెస్‌లో రిటైర్డ్ అధికారి అని సమాచారం. భారత్‌లో స్లీపర్ సెల్ నెట్‌వర్క్‌ను ఎలా ఏర్పాటు చేయాలనే దానిపై పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐ నుంచి ఆమెకు సూచనలు అందుతున్నాయని వర్గాలు పేర్కొన్నాయి. ఈ మహిళా వ్యాపారవేత్త, భారతీయ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను పాక్ సైన్యానికి, ఐఎస్ఐకి పరిచయం చేసేదని, భారత్‌లో నివసిస్తున్న హిందువులు, సిక్కులను ఆకర్షించి వారిని పాకిస్థాన్‌కు రప్పించేదని తెలిసింది. గత ఆరు నెలల్లో దాదాపు 3,000 మంది భారతీయ పౌరులు, 1,500 మంది ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) పాకిస్థాన్‌ను సందర్శించేందుకు ఆమె సహాయం చేసిందని వర్గాలు వెల్లడించాయి.ఢిల్లీలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయం లోని వీసా విభాగంపై కూడా నోషాబా షెహజాద్‌కు గణనీయమైన పలుకుబడి ఉందని తెలుస్తోంది. ఎంబసీలో ఫస్ట్ సెక్రటరీ (వీసా) సుహైల్ ఖమర్, కౌన్సెలర్ (ట్రేడ్) ఉమర్ షేర్యార్‌లతో ఆమెకు సంబంధాలున్నాయని, ఆమె కేవలం ఒక్క ఫోన్ కాల్‌తో ఎవరికైనా తక్షణమే పాకిస్థాన్ వీసా ఇప్పించగలిగేదని సమాచారం. అంతేకాకుండా, ఢిల్లీలోని పాక్ ఎంబసీలో వీసా అధికారిగా పనిచేసిన ఐఎస్ఐ ఏజెంట్ డానిష్ అలియాస్ ఎహసాన్-ఉర్-రెహ్మాన్‌తోనూ ఆమెకు పరిచయాలున్నాయి. జ్యోతి మల్హోత్రా ఉదంతం బయటపడిన తర్వాత, మే నెలలో డానిష్‌ను భారత్ నుంచి బహిష్కరించారు.సాధారణంగా భారత్ నుంచి పాకిస్థాన్‌కు పర్యాటకులను పంపే వ్యవస్థ గానీ, భారత పౌరులకు టూరిస్ట్ వీసాలు జారీ చేసే ప్రక్రియ గానీ లేనప్పటికీ, 'మేడమ్ ఎన్' సిఫార్సు, స్పాన్సర్‌షిప్‌తో పాకిస్థాన్ హైకమిషన్ విజిటర్ వీసాలు జారీ చేస్తోందని వర్గాలు ఆరోపించాయి.పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐలతో ఆమెకున్న సంబంధాలను అర్థం చేసుకోవడానికి మరో ఆధారం, ఆమె కంపెనీ 'ఎవాక్యూ ట్రస్ట్ ప్రాపర్టీ బోర్డ్' సహకారంతో పాకిస్థాన్‌లోని సిక్కు, హిందూ పుణ్యక్షేత్రాల యాత్రలను నిర్వహించే ఏకైక ఏజెన్సీ కావడం. ఈ యాత్రల పేరుతో భారతీయ యాత్రికుల నుంచి నోషాబా షెహజాద్ భారీగా డబ్బు వసూలు చేసి, ఆ నిధులను పాకిస్థాన్ తప్పుడు ప్రచారానికి వినియోగిస్తోందని వర్గాలు తెలిపాయి. ఇటీవల ఆమె ఢిల్లీ, ఇతర నగరాల్లో కొంతమంది ట్రావెల్ ఏజెంట్లను నియమించుకుందని, వారు సోషల్ మీడియాలో ఆమె కంపెనీని ప్రమోట్ చేస్తున్నారని కూడా సమాచారం. ఈ వ్యవహారంపై భారత నిఘా వర్గాలు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నాయి.

# ఘనంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పుట్టిన రోజు వేడుకలు

## ఆట్టాహాసంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరై కేక్ కట్ చేసి, పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణి చేసారు. బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివ కుమార్ గౌడ్, గాజుల మహేష్ గౌడ్, ఓబిసి సెల్ చైర్మన్ నరేష్, యూత్ కాంగ్రెస్ బాలానగర్ డివిజన్ అధ్యక్షులు అర్షద్ సోను, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సూర్య ఆధ్వర్యంలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో అతిథులుగా ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పోరేటర్ దండుగుల యాదగిరి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం హాజరై కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ర్యాంకు సాధించిన హంసికకు అభినందనలు

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**



ఇండియన్ మేరీ టైం యూనివర్సిటీ నిర్వహించిన అడ్మిషన్ యూజీ టెక్నికల్ కోర్సెస్ (బిటెక్,బిఎస్ బిఎస్ఎస్ ప్రోగ్రాం 2025) లో అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని పందిరి హంసిక ఆల్ ఇండియా ర్యాంకు 8048 సాధించింది. హంసిక జిబిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి, జి బి ఆర్ లెర్నింగ్ ట్రీ ప్రిన్సిపల్ పి వి భారతీ దంపతుల కుమార్తె. యూనివర్సిటీలో మంచి ర్యాంకు సాధించిన "హంసిక'ను జిబిఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పీ అబ్బాయి రెడ్డి, డైరెక్టర్లు బి రత్నారెడ్డి,డివిఆర్ఏ పాపిరెడ్డి, కె హరినాథ రెడ్డి, గొలుగూరి జగన్నాథరెడ్డి అభినందించారు.

# సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

**తెలుగువెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**



హైదరాబాద్‌లోని సెక్రటిరియేట్‌లో నియోజకవర్గానికి చెందిన సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను గురువారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే జారె మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245 అప్లికేషన్లను స్వయంగా అధికారులకు గురువారం అందజేశారు. సంబంధిత బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను ఈ సందర్భంగా జారె కోరారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని పేర్కొన్నారు.

# మద్దికొండలో రెవెన్యూ సదస్సు




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట** మండల పరిధిలోని మద్దికొండ గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ సదస్సులను చేపట్టింది. ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలకు నిర్దేశించబడిన దరఖాస్తుఫారంలో దరఖాస్తు చేసుకొని వాటి పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులో అధికారులకు అందజేశారు. ఈ క్రమంలో పలువురు అధికారులకు సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను సమర్పించడం జరిగింది.

# పశువుల రవాణాపై శంషాబాద్ డిసిపి రాజేష్ తనిఖీ

## షాద్ నగర్ లో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ పరిశీలన



ఫరూక్ నగర్ ఈద్గా, పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అధికారి బక్రీద్ పండుగకు సన్నాహకంగా జంతువుల రవాణా నిబంధనలపై సిబ్బందికి అవగాహన కల్పించడానికి శంషాబాద్ డిసిపి రాజేష్ మరియు షాద్‌నగర్ ఎసిపి ఎస్ లక్ష్మీనారాయణ రాయికల్ టోల్ ప్లాజా, చెక్‌పోస్ట్ పరిశీలించారు. అదేవిధంగా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణాలను తనిఖీ చేశారు. ఈ సందర్శనలో రిసెప్షన్, రికార్డులను సమీక్షించారు, సిబ్బంది, అధికారుల క్వార్టర్లను తనిఖీ చేశారు. మరియు దర్యాప్తు విధానాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై పీఎస్ఐలకు సూచనలు అందించారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు జరుపుకునే ఫరూక్ నగర్ ఈద్గా వద్ద పరిసరాలను పరిశీలించారు. అధికారుల వెంట సిఐ విజయకుమార్ తదితరులు ఉన్నారు..

# అంగరంగ వైభవంగా సుదర్శన చక్ర ప్రతిష్టాపన

**- వేణుగోపాలస్వామి ఆలయంలో ఉట్టిపడిన ఆధ్యాత్మికత - వేదమంత్రాలతో హెూమాధి కార్యక్రమాలు**



**మహబూబాబాద్ , జూన్ 05:**
శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వందలాదిమంది భక్తుల సమక్షంలో విమాన గోపురంపై సుదర్శన చక్ర పునః ప్రతిష్ఠోత్సవ కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గురువారం అంగరంగవైభవంగా జరిగాయి. మూడు రోజుల పాటు కొనసాగిన సుదర్శన చక్ర పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై లక్ష్మీ నారాయణాచార్యుల నేతృత్వంలో పలువురు వేదపండితుల మంత్రోచ్చారణలతో భక్తిభావంతో నిర్వహించారు. గురువారం తెల్లవారుజాము నుంచే ప్రతిష్టాపన కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. మాల మస్త్రహవనములు, మహాపూర్ణాహుతి, శిఖర పునః ప్రతిష్ఠా, కుంభాభిషేకము, మూర్తి ఆరాధన, నివేధనలతో పాటు భక్తులకు మంగళా శాసనాలు, వేద ఆశీర్వాదం, భక్తులకు తీర్థ ప్రసాదాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తి గీతాలతో భజనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ..యజ్ఞికులు శ్రీమాన్ ఉత్పల శ్రీ కృష్ణమాచార్యులు, ఆలయ పూజారి గౌతమ్ పురోహిత్, వేదపండితులు గౌతమ్ , దత్తు, నిర్వాహకులు చాపల ఉషా బాపురెడ్డి, మొగిలి ప్రసాద్ రెడ్డి, సింగం మనోహర్, కొల్లూరి రవికుమార్, బోనగిరి గిరిధర్ గుప్తా, మేక ప్రవీణ్ రెడ్డి, పరకాల నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బవిరిశెట్టి శ్రీనివాస్, కైరంకొండ లలిత, ఖలీల్, గాంచిన మధుసూదన్ రెడ్డి, మొగిలి మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల ఆధ్యాత్మిక శోభా మానవ వికాసానికి ప్రేరణ

**శిలా ధ్వజ శిఖర సహిత దేవాలయ ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే , యశస్వినిరెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు**



**ఖమ్మం, జూన్ 06:**
ఆలయాల ఆధ్యాత్మిక శోభా మానవ వికాసానికి ప్రేరణ అని శిలా ధ్వజ శిఖర సహిత దేవాలయ ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే , యశస్వినిరెడ్డి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి భట్టి నందిని , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలానికి చెందిన బానిగండ్లపాడు గ్రామంలో దేవాలయ ప్రతిష్ట మహెూత్సవం నిర్వహించారుఈ కార్యక్రమానికి యన్నం సుధాకర్ రెడ్డి, సీతారావమ్మా దంపతుల ఆహ్వానం మేరకు విగ్రహప్రతిష్టపన వేడుకల్లో పాల్గొన్న అతిధులు శిలాధ్వజ శిఖర సహిత దేవాలయ ప్రతిష్ట వేడుకలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి సహిత శిలాధ్వజ శిఖర సహిత పరమేశ్వర, సుబ్రహ్మణ్య, గణపతి సహిత ఆదిత్యాది నవగ్రహ జంట నాగుల విగ్రహాలతో పాటు అశ్వత్థ వృక్షాల ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ మాట్లాడుతూ.. ఈ గ్రామం నాకు వ్యక్తిగతంగా చాలా దగ్గర. మా అత్తగారు ఈ ఊరిలోనే జన్మించారని . అలాంటి గ్రామంలో జరుగుతున్న పవిత్ర కార్యక్రమానికి హాజరై దేవాలయ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు . భట్టి నందిని గారు వ్యాఖ్యానిస్తూ.. ఈ గ్రామం అభివృద్ధిలో శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పాత్ర కీలకం. గ్రామ అభివృద్ధికి వారి కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఈ ఆలయ ప్రతిష్ఠలో కూడా వారి సహకారం ఎంతో ఉంది. ఇలాటి ఆధ్యాత్మిక కేంద్రముల ద్వారా సమాజం సత్సంప్రదాయాలను నిలుపుకుంటుంది. ఇక్కడి ప్రజల భక్తి చూసి హృదయం ప్రసన్నమైంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజల్లో, హెూమ మహెూత్సవాల్లో భాగమై భక్తిశ్రద్ధలు చాటారు. చివరిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది..

# అంగరంగ వైభవంగా సుదర్శన చక్ర ప్రతిష్టాపన

**- వేణుగోపాలస్వామి ఆలయంలో ఉట్టిపడిన ఆధ్యాత్మికత - వేదమంత్రాలతో హెూమాధి కార్యక్రమాలు**



**మహబూబాబాద్,జూన్ 05:**
శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వందలాదిమంది భక్తుల సమక్షంలో విమాన గోపురంపై సుదర్శన చక్ర పునః ప్రతిష్ఠోత్సవ కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చారణ ల నడుమ గురువారం అంగరంగవైభవంగా జరిగాయి. మూడు రోజుల పాటు కొనసాగిన సుదర్శన చక్ర పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై లక్ష్మీ నారాయణాచార్యుల నేతృత్వంలో పలువురు వేదపండితుల మంత్రోచ్చారణ లతో భక్తిభావంతో నిర్వహించారు. గురువారం తెల్లవారుజాము నుంచే ప్రతిష్టాపన కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. మాల మస్త్రహవనములు, మహాపూర్ణాహుతి, శిఖర పునః ప్రతిష్ఠా, కుంభాభిషేకము, మూర్తి ఆరాధన, నివేధనలతో పాటు భక్తులకు మంగళా శాసనాలు, వేద ఆశీర్వాదం, భక్తులకు తీర్థ ప్రసాదాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తి గీతాలతో భజనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ..యజ్ఞికులు శ్రీమాన్ ఉత్పల శ్రీ కృష్ణమాచార్యులు, ఆలయ పూజారి గౌతమ్ పురోహిత్, వేదపండితులు గౌతమ్ , దత్తు, నిర్వాహకులు చాపల ఉషా బాపురెడ్డి, మొగిలి ప్రసాద్ రెడ్డి, సింగం మనోహర్, కొల్లూరి రవికుమార్, బోనగిరి గిరిధర్ గుప్తా, మేక ప్రవీణ్ రెడ్డి, పరకాల నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బవిరిశెట్టి శ్రీనివాస్, కైరంకొండ లలిత, ఖలీల్, గాంతి మధుసూదన్ రెడ్డి, మొగిలి మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన విద్య సౌధంగా శీలం రామ్మోహన్ రెడ్డి స్మారక పాఠశాల

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి , ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**ఖమ్మం,జూన్ 05:**
ఆదర్శవంతమైన విద్య సౌధంగా శీలం రామ్మోహన్ రెడ్డి స్మారక పాఠశాల చరిత్రలో నిలిచి పోతుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు అన్నారు . గురువారం శీలం రామ్మోహన్ రెడ్డి స్మారక పాఠశాల సందర్శించి పాఠశాల స్థాపకునికి ఘన నివాళి అర్పించారు .. పాఠశాల స్థాపనకు 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారని -ఆదర్శవం తమైన విద్యా సౌధంగా అభివృద్ధి..చేశారని కొనియాడారు గురువారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బానిగండ్లపాడు గ్రామంలోని శీలం రామ్మోహన్ రెడ్డి స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పాలకుర్తి శాసన సభ్యురాలుయశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డికలిసి సందర్శించారు..ఈ పాఠశాలను హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఝాన్సి నాన్నగారు అయిన శ్రీ శీలం రామ్మోహన్ రెడ్డి స్మారకంగా 2000వ సంవత్సరంలో నిర్మించారు. దాదాపు 6 ఎకరాల విశాలమైన భూమిలో స్థాపించిన ఈ పాఠశాల, అప్పటి కాలానికే కాకుండా ఈరోజు కూడా ఒక ఆదర్శవంతమైన విద్యా సౌధంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఈ పాఠశాల 25 ఏళ్ల విజయవంతమైన సేవా ప్రస్థానాన్ని పూర్తిచేసిందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మాజీ విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొని ఉత్సాహంగా స్పందించారు. శీలం రామ్మోహన్ రెడ్డి గారి స్మృతి చిహ్నంగా ఏర్పాటైన ఈ పాఠశాల విద్యారంగంలో దశాబ్దాలుగా వెలుగులు విరజిమ్ముతూ విద్యార్థుల జీవితాలను మారుస్తోంది..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఆర్ సి స్టాప్ సభ్యులు



**కేసముద్రం,జూన్ 05:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల గురువారం నాడు ఏబి ఫంక్షన్ హాల్ లో ఎంఈఓ కాలేరు యాదగిరి కుమారిని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లుగా చల్లగా ఉండాలని మీ దాంపత్య జీవితం మెండుగా ఉండాలని ఆశీర్వదించిన డీఈఓ రవీందర్ రెడ్డి, కేసముద్రం ఎం ఆర్ సి స్టాప్ మిస్ కోఆర్డినేటర్ ఖాదర్, సీఈవో కంప్యూటర్ ఆపరేటర్ బిక్షపతి, ఎంఆర్సి మెసేజ్ బానోతు బిక్షపతి, ఐఆర్పి వెంకటరమణ, ఐ ఆర్ పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె నరేష్ యాదవ్



**సంస్థాన్ నారాయణపూర్ ,జూన్ 05:**
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన గంటిల యాదయ్య యాదవ్ – అబ్బమ్మ దంపతుల కుమార్తె మాధవి– రవి యాదవ్ దంపతుల వివాహము ఎస్.వి. ఎల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ పుట్టపాకలో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె నరేష్ యాదవ్ఈ కార్యక్రమంలో గుండె బాలరాజు యాదవ్, సొమనబోయిన లింగస్వామి యాదవ్ , గంటిల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ద

## భూభారతితో భూసమస్యల పరిష్కారం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు శంతన్ రామరాజు**



**మహబూబాబాద్ , జూన్ 05:**
భూభారతితో భూసమస్యలకు పరిష్కారం లభించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు శంతన్ రామరాజు అన్నాడు. గురువారంనాడు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి శనిగపురం గ్రామంలో భూభారతి సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది రైతుల సమస్యలు విని తగు సూచనలు చేశారు. అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వివరాలు సేకరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ధరణి పేరుతో ప్రభుత్వ భూములతో పాటు నిరుపేదల భూములు సైతం అన్యాక్రాంతం అయ్యాయని వాపోయారు. ధరణి అమలులో ఎన్నో అవకతవకలు జరిగాయన్నాడు. దశాబ్దాలుగా పట్టేదారుగా ఉన్నాకూడా పట్టాపాసు పుస్తకాలు ఇవ్వకుండా గత అదికారులు ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నాడు. గతానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభ్యత్వం భూభారతి చట్టం ద్వారా రైతుల కళ్ళల్లో ఆనందం నింపిందని అన్నాడు. ఏగ్రామంలో చూసినా ఏ కుటుంబంలో చూసినా ధరణి చిచ్చు రైతులపాలిట శాపంగా పరిణమించిందని అన్నాడు. అనంతరం నూతనంగా భాద్యతలు చేపట్టిన తహసీల్దార్ కు రైతులంతా ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి ఉప్పలయ్య, హరిసింగ్ నాయక్, చిట్టిమల్ల శ్రీనివాస్, బొమ్మరాజు కుమారస్వామి, ఆరే దయాకర్, కందుకూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఈనెల 6 న మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరం

**మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్**



ఈనెల 5న తొర్రూర్ మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా రేపు తోరూర్ మున్సిపాలిటీ యందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యొక్క సదవకాశాన్ని మున్సిపల్ సిబ్బంది. మెప్మా సిబ్బంది. అంగన్వాడీలు. మరియు పట్టణ ప్రజలందరూ సకాలంలో విచ్చేసి. సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. తొర్రూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి చెందిన మెడికల్ ఆఫీసర్లు మున్సిపాలిటీలో అందుబాటులో ఉంటారని కావున పట్టణ ప్రజలందరూ ఈ యొక్క మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట, జూన్ 5**

రామన్నపేట మండలం ఎన్నారం గ్రామ మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి వివాహము మిర్యాలగూడలో బండి కన్వెన్షన్ హాల్లో జరగగా గురువారం అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,మాజీ సర్పంచ్ దేశపాక లక్ష్మీనరసింహ, మాజీ ఉప సర్పంచులు పల్సం భిక్షం, సామ సుధాకర్ రెడ్డి, నాయకులు మల్లయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్యూబాకు ఆర్థికంగా అండగా నిలబడదాం : సిపిఎం పిలుపు



**వలిగొండ: జూన్ 05**

ఒక కోటి 11లక్షల జనాభా కలిగి చిన్న దేశంగా ఉన్న క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదంతో అనేక ఆర్థిక ఆంక్షలు పెట్టి ఆ దేశ ప్రజలను తీవ్రమైన ఇబ్బందులు గురిచేస్తుందని క్యూబాకు అందరం అండగా నిలబడదామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారుగురువారం రోజున సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని సిపిఎం పార్టీ సభ్యులు సానుభూతిపరుల వద్ద క్యూబా సహాయార్థం నిధిని వసూలు చేశారు. ఈ సందర్భంగా బాలరాజు,స్వామి మాట్లాడుతూ క్యూబా దేశంపై అమెరికా అనేక ఆంక్షలు పెట్టి తన నియంతత్వాన్ని చాటుతుందన్నారు దీనివల్ల క్యూబా ప్రజల జీవన ప్రమాణాలు పెద్ద ఎత్తున దెబ్బతిని తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అగ్రరాజ్యం అమెరికా సామ్రాజ్యవాదంతో చిన్న దేశాలపై అనేక కుట్రలను చేస్తుందన్నారు క్యూబా ప్రజల ఆరోగ్యం, ఔషధాలు, వాణిజ్యం విద్య వైద్యం, లాంటి అనేక రంగాలపై ఇతర దేశాలతో సాగిస్తున్న ఎగుమతులు,దిగుమతుల విషయంలో అమెరికా జోక్యం చేసుకుంటూ ఇతర దేశాలపై అనేక ఆంక్షలను నిర్వహిస్తూ క్యూబాను ఇబ్బందులు పెట్టే తీవ్రమైన కుట్రలు గత 65 ఏండ్లుగా సాగిస్తున్న నేటికి వాటిని ఎదుర్కొంటూ నిలబడుతుందన్నారు నేడు ప్రపంచం మొత్తం క్యూబాకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని అందుకే సిపిఎం దేశవ్యాప్తంగా క్యూబా సహాయార్థం నిధిని వసూలు చేసి వారికి అండగా నిలబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పార్టీ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,మండల నాయకులు బొడ్డుపల్లి బిక్షపతి, శీలం ఇందిర, మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ చేతుల మీదుగా ఎస్ఐగా ప్రమోషన్ అందుకున్న ఉల్లి సూరయ్య



**కేసముద్రం , జూన్ 05:**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ చేతుల మీదుగా ఎస్సైగా గా ప్రమోషన్ తీసుకున్న అమీనాపురం ఎస్సీ కాలనీకి చెందిన ఉల్లి రాముల లక్ష్మీ కొమరమ్మ కుమారుడు,సూరయ్య.. బీద కుటుంబం నుండి ఎస్ఎస్సి కేసముద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివి ఇంటర్మీడియట్ నెల్లికుదురు మండలంలో చదివి1989 సంవత్సరంలో ఆగస్టు 16న పోలీస్ డిపార్ట్మెంట్ విధులలో కానిస్టేబుల్ గా ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటగా నర్సంపేట పోస్టింగ్ 2012 హెచ్సీ గా పదోన్నతిగా చేరినాడు. అదేవిధంగా డోర్నకల్ పిఎస్ లో 2018 సంవత్సరంలో ఏఎస్ఐగా పదోన్నతి పొందాడు.. ఈ క్రమంలో 2022 మహబూబాబాద్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తుండగా గవర్నమెంట్ ఉత్తమ సేవ పతకం మహబూబాబాద్ జిల్లా ఎస్పి కోటిరెడ్డి చేతులు మీదుగా తీసుకున్నాడు.. ఈ క్రమంలో 2025లో రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తుండగా ఏఎస్ఐ నుండి ఎస్సైగా ప్రమోషన్ వచ్చింది.. ఈ సందర్భంగా ప్రమోషన్ వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

## 132/33 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపన, భారీ బహిరంగ సభ

**విజయవంతం చేయాలని కార్యకర్తలకు మార్కెట్ చైర్మన్ పిలుపు**

**కేసముద్రం, జూన్ 05:**



ఈ నెల 10, 11 తేదీలలో కల్వల గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సప్పిడిగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న 132/33 కెవి విద్యుత్ స్టేషన్ శంకుస్థాపనకు మంత్రులు, ఎంపీ, ఎంఎల్ఏ లు హాజరవుతారని మార్కెట్ చైర్మన్ తెలిపారు. గురువారం కల్వల గ్రామంలోని మార్కెట్ చైర్మన్ స్వగృహంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ స్టేషన్, బహిరంగ సభను విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పేదలకు అండ అని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు పట్టాలు వస్తాయని, ఎవరు నిరుత్సాహపడవద్దని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళీ, మాజీ ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్, నాయకులు గంట బాలకృష్ణ రెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, కొమ్మాల జయిందర్ రెడ్డి, పొడేటి దినేష్, ఓరుగంటి శ్రీను, ఓరుగంటి వెంకన్న, ఆరిపెల్లి గుట్టయ్య, తరాల వీరేష్, పోతరబోయిన ఉప్పలయ్య, బొడ్డు భిక్షం, మేక వెంకట్ రెడ్డి, మార్గం గంగరాజు, డొనికెని యుగంధర్, బొగ్గుల చందు, దయ్యాల యాకన్న, వేల్పుల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పాలిట వరం భూభారతి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**తాళ్లపల్లిగూడలో భూభారతి అవగాహన సదస్సు**



భూ రికార్డులో తప్పులను సరిదిద్దడానికి రైతులకు మెరుగైన సేవలను అందించడానికి భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు గురువారం రోజున తాళ్లపల్లిగూడలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి పోర్టల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల నిర్వహణ కోసం భువివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రారంభించి నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంత రెడ్డి ఎమ్మార్వో ప్రసాదరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి భూపతిగల్ల మహిపాల్ ఈసి శేఖర్ గౌడ్ పాండురంగారెడ్డి వీఆర్ వన్ వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య యాదవ్ పెర్క మూర్తి గోరె వీరేష్ గౌడ్ జిలమోని సత్తయ్య లొంగారి మల్లేష్ కాస గణేష్ యాదవ్ ఎర్వుల నర్సింహా యశమోని శేఖర్ యాదవ్ గుడ్డిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజు గౌడ్ మంతని శివ యాదవ్ అమ్మనబోలు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం



**రామన్నపేట, జూన్ 5**

భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం చూపబడుతాయని గతంలో ధరణి తో ఇబ్బందులు పది పరిష్కారం చూపని అనేక సమస్యలకు పరిష్కారం చూపబడుతుందని డిప్యూటీ తాసిల్దార్ వేణు అన్నారు. గురువారం రంగారెడ్డి శంషాబాద్ సుల్తాన్పల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును డిప్యూటీ తాసిల్దార్ వేణు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సారిక ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ముఖ్యంగా ఈ సదస్సులో భూభారతి కొత్త చట్టం గురించి వివరిస్తూ అలాగే భూ యజమానుల సమస్యలు ఉంటే వినతి పత్రాలు తీసుకున్నారు . వీటిని తొందర్లోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూ యజమానులతో వినతి పత్రం అందించారు.

## ఇందిరమ్మ ఇళ్లలో భారీగా అవకతవకలు

**బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు రాచకొండ గిరి**

**సంస్థాన్ నారాయణపూర్ , జూన్ 05:**



సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని, సగానికి పైగా అనర్హులకే ఇండ్లు కేటాయించారని,భూములు ఉన్నవారికి అర్హత లేనివారికి ఇల్లులు కేటాయించారని బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు రాచకొండ గిరి. ఆరోపించారు గురువారం తొవ్వ ప్రతినిధి తో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతివాటం ప్రదర్శించారనీ ఎంతోమంది నిరుపేదలు భూములు లేక, ఇండ్లు లేక అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారికి కాకుండా కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో సగానికి పైగా అనర్హులేననీ అన్నారు. ప్రజాపా లనలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక పారదర్శకంగా జరగాలని ప్రతి నిరుపేదకు పథకం అందాలని ప్రభుత్వ పెద్దలు ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెబుతుంటే. స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం వారి ఆదేశాలను విస్మరించి ఇష్టరీతిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. ప్రజాపాలనలో ప్రభుత్వ అధికారుల పాత్ర పేక్షక పాత్ర గానే మిగిలిందని, విమర్శించారు,ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## 317 సర్వేనెంబర్‌లో అసైన్డ్ కొంత?అక్రమణ మరింత?

**- లబ్ధిదారుల్లో ప్రభుత్వ ఉద్యోగులు - జర్నలిస్టుల ప్రతిపాదిత స్థలాన్ని పెద్దలకు కట్టబెట్టిన మాజీ తహసిల్దార్ - అండగా నిలిచిన మాజీ ప్రజా ప్రతినిధులు**

**నెల్లికుదురు, జూన్ 05**

రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవలేదు అన్న సామెత లాగా గతంలో రెండు పర్యాయాలు తహసీల్దారుగా విధులు నిర్వర్తించిన యోగేశ్వరరావు జర్నలిస్టులకు ప్రతిపాదించిన ఎకరం స్థలాన్ని ఆయనే తిరిగి వీధుల్లోకి వచ్చిన తర్వాత ఓ ప్రైవేటు వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని 317 సర్వే నెంబర్లో 6 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా భూమిలేని నిరుపేదలు జీవనం కొనసాగించడం కోసం సుమారు మూడు ఎకరాల 30 గుంటలు అసైన్డ్ చేసి గ్రామంలోని నిరుపేదలకు కట్టబెట్టింది. కాగా మండలంలోని జర్నలిస్టులు14 మంది అప్పటి ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వానికి నివేషణ స్థలాలు గృహాలు మంజూరు చేయాలని కోరగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి ఎదురుగా 374 సర్వే నెంబర్లో నివేశన స్థలాలు ఇవ్వడం కోసంఅసైన్మెంట్ కమిటీ తీర్మానం చేసి నాటి ఎమ్మెల్యే మాలోత్ కవిత పట్టా సర్టిఫికెట్లు అందించారు , దీంతోఅప్పటి ప్రభుత్వం గోదాముల నిర్మాణం , కస్తూరిబా విద్యాలయ నిర్మాణానికి ఆ స్థలాన్ని తీసుకొని పట్టణ సమీపంలోని 317 సర్వే నెంబర్ లో మిగిలి ఉన్న భూమిలో జర్నలిస్టులకు నివాస గృహాలు ఏర్పాటు కోసం 30 గుంటల స్థలాన్ని ప్రతిపాదిస్తూ 2016లో అప్పటి తాసిల్దార్ యోగేశ్వరరావు ఆర్డిఓకు ప్రతిపాదనలు పంపడంతో పాటు సర్వే రిపోర్టు అందించడంతో జర్నలిస్టులు స్థలాన్ని చదును చేసి చుట్టూ ముళ్ల కంచనాటారు. ఈ క్రమంలోనేప్రతిపాదిత స్థలాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ స్వయంగా పరిశీలించారు. కాగా 2023లో తిరిగి విధుల్లో చేరిన



తహసిల్దార్ యోగేశ్వరరావు ఆ స్థలం అప్పటి ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా కేంద్రంలోని వైద్యునికి రిజిస్ట్రేషన్ చేశారు. ఇదే భూమిలో తన పూర్వీకుల నుంచి అసైన్డ్ ద్వారా సంక్రమించిన 30 గుంటల స్థలాన్ని ప్రభుత్వ ఉద్యోగి సాగు చేసే క్రమంలో మిగిలి ఉన్న ఎకరం పైబడి భూమి సాగు చేస్తున్నారు. అంతేకాకుండా అదే స్థలంలో ఓ వ్యాపారికి సైతం ఆరు గుంటలు అసైన్డ్ చేయడం గమన హారం. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి 317 సర్వేనెంబర్ పై ఉన్నతాధికారులచే సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ భూమిని కాపాడాలని, ప్రతిపాదిత స్థలాన్ని జర్నలిస్టులకు అప్పగించాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నిద్రుపో నయన నిద్రుపో

**మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నిద్ర అవస్థలో ఉద్యోగులు**

**జిల్లా ఐడిఓసి లో పౌరసరఫరాల శాఖలో ఉద్యోగి నిద్రావస్థ..**







**మహబూబాబాద్, జూన్ 05:**
లక్షల్లో జీతాలు తీసుకుంటూ టీ ఏ,డీ ఏ, ఇతరత్ర అలవెన్స్ బిల్లులు కోసం మాత్రం తూచా తప్పకుండా పోరాటాలు చేస్తున్న ఉద్యోగులు సామాన్యుల పనికి మాత్రం ససేమిరా అంటూ ఇష్టాను సారంగా కార్యాలయాలకు చేరుకొని వచ్చిందే తడువుగా నిద్రలో జోగుతూన్నారు గతంలో అనేకం సార్లు ఇదే కార్యాలయం లో పనిచేసే ఉద్యోగులపై విమర్శలు అవినీతి అక్రమాలు వచ్చిన అవేవి తమకు పట్టని చెందగానే వుంటు తమకు అడ్డు లేదు అనే రీతిలో వ్యవహరిస్తున్నారు.

జిల్లా కలెక్టరేట్ లో అరవై శాతం మంది ఉద్యోగులు ఖమ్మం వరంగల్,సూర్యాపేట పరిసరాల ప్రాంతాల నుండి బస్సు,రైళ్లలో రావటం వల్ల శ్రమ ఎక్కువై మధ్యాహ్నం తమ ఆఫీసులోనే సేదతీరుతూ నిద్ర తీస్తున్నారు . ఉద్యోగం చేసే చోట నివాసం ఉండాలన్న కనీస నియమావళి పాటించకుండా షటిల్ సర్వీస్ చేస్తూ ట్రైన్లు లకు బస్సులకు వస్తున్నారు ఓ పక్క సోమవారం ప్రజావాణి జరుగుతూ జిల్లా పాలనాధికారి బాధితుల వద్ద ధరకాస్తులు తీసుకుంటున్న ఇవేవి తమకు చెల్లవంటూ అయన ముందునుంచే బ్యాగులతో వెళుతున్నారు , 10:30 కి తమ తమ ఆఫీసులకు రావలసిన ఉద్యోగులు 12 గంటలకు వస్తున్న సంఘటనలు కోకొల్లలు. సాయంత్రం నాలుగు గంటలు కాక ముందే కార్యాలయంలో తమ తమ చరవాణి లో ఏ రైలు ఏ టైం కి వస్తుందో ఆ టైం చూసుకొని జంప్ అవుతున్నారు, నిద్ర లో పౌర సరఫరా శాఖ ఉద్యోగి జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో పౌర సరఫరా శాఖ ఛాంబర్ లో చక్కగా కునుకు తీస్తూ కెమెరా కంటికి చిక్కారు ఇలాంటి అధికారులు ఉండటం వల్లే

# బడా బాబుల కోసం బీద రైతుల కడుపు కొడుతారా..?

**రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు**



**హైదరాబాద్ :** బీద రైతుల కడుపుకొట్టి, బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిపోయింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనకు నచ్చిన బడాబాబుల కోసం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ భూములను బలవంతంగా సేకరించే భాధ్యతను సీఎం భుజాన వేసుకోవడంతో రైతులపై తరచుగా ప్రైవేటు వ్యక్తులు, పోలీసులు లాఠీలు ప్రయోగిస్తున్నారు అని మండిపడ్డారు. నిన్న జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లతో పాటు పోలీసులు కూడా రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం. పాలమూరు బిడ్డను అని పదేపదే చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తన జిల్లాలోనే ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా స్పందించరా? పోలీసులు 12 గ్రామాల రైతులను కొట్టి, 40 మందిపై కేసులు పెట్టి, 12 మందిని రిమాండ్‌కి పంపించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతులను కొట్టించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానిపై కానీ, బౌన్సర్లపై కానీ ఎందుకు కేసులు పెటలేదో చెప్పాలని రేవంత్ సర్కారుని ప్రశ్నిస్తున్నా? కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినాయి రేవంత్ రెడ్డి? లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన లంబాడా రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేంద్ర మానవ హక్కుల సంఘం, ఎస్సీ, ఎస్టీ కమిషన్ తప్పుపట్టినా బుద్ధి రాలేదు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో కూడా ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన రైతులను కొట్టారు. మీ రియల్ ఎస్టేట్ దందాలు పెంచుకోవడానికి 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ విషయంలో కూడా రైతులపై కేసులు పెట్టినవ్. మేము అధికారంలోకి వస్తే ఫార్మా సిటీ భూములు తిరిగిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి తిరిగి అదే రైతులపై కేసులు పెట్టినవ్. జహీరాబాద్ న్యాలకల్ రైతులపై విచక్షణారహితంగా దాడి చేసి అక్రమ కేసులు పెట్టించినవ్. సూర్యాపేట జిల్లా చిలకలూరు గ్రామం రైతులు రుణమాఫీ కాలేదని ప్రశ్నిస్తే 42 మందిపై కేసులు పెట్టి పోలీస్ జులుం చూపించినవ్. ధాన్యం కోతలను ప్రశ్నించినందుకు నిర్మల్ జిల్లా ఏర్వచింతలో రైతులపై కేసులు పెట్టించినవ్. ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రైతులకు, ప్రజలకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదు కానీ, పెద్దలకు మాత్రం భూములను కట్టబెడుతవ్. రైతులను కొట్టు.. కమిషన్లు పట్టు అనే విధంగా సాగుతుంది నీ పాలన. తెలంగాణ రైతు లోకం తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదు. అరెస్ట్ చేసిన పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన 12 మంది రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## సౌదీలో గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి..

**ఆ కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్**

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసానిచ్చే కేటీఆర్, దేశం కాని దేశంలో గుండెపోటుతో మరణించిన కార్యకర్త మృతదేహాన్ని కుటుంబసభ్యుల చెంతకు చేర్చడంలో అండగా నిలిచారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకర్గంలోని హేమ్లానాయక్ తండాకు చెందిన విస్లావత్ బాబ్యకు బీఆర్ఎస్ పైనా, కేసీఆర్ పైనా అంతులేని అభిమానం. ఓవైపు గులాబీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే బతుకుదెరువు కోసం వ్యవసాయం చేసుకునేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సాగుబడి కష్టంగా మారడంతో సొంతూర్లో ఉండలేక బతకుదెరువు కోసం సంవత్సరం క్రితం సౌదీ అరేబియాకు వెళ్లారు. దురదృష్టవశాత్తు గత నెల 27 నాడు తీవ్రమైన గుండెపోటు రావడంతో అక్కడే చనిపోయారు. సౌదీలో ఉండే కఠిన నిబంధనలతో మృతదేహాన్ని సొంతూరుకు రప్పించడంలో కుటుంబసభ్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.

# బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**- మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్**



**నెల్లికుదురు, జూన్05**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే లక్ష్యంగా ప్రభుత్వం నేటి నుంచి ఈనెల 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ మేరకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బడిబాట కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు రోజువారిగా నూతనంగా చేరిన విద్యార్థుల సంఖ్యను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు బడిబాట కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులను అంగన్వాడీ కార్యకర్తలను ఆశా వర్కర్లను ప్రస్తుతం, మాజీ ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలని సూచించారు. బడిబాట కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ప్రతి పాఠశాల లో స్కాన్ కెమెరా ద్వారా ఫోటోలను పంపించాలని తెలిపారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బడిబాట డాక్యుమెంటేషన్ సిద్ధం చేయాలని అన్నారు సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసుకుని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు బడిబాట కార్యక్రమంలో ఏ పాఠశాల అయితే ఎక్కువ మంది విద్యార్థులను నమోదు చేపిస్తుందో వారికి సన్మానం ప్రశంసా పత్రం ఉంటుందని తెలిపారు బడిబాట కార్యక్రమంలో ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగతాయి స్వప్న, జీవన్ కుమార్, మండల కోఆర్డినేటర్ మస్కాపురి సుధాకర్ కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్, సి ఆర్ పి లు ఆ శోద భాస్కర్ రావు, బొడ్డు వీరస్వామి, బైరు కవిత, జంపాల కవిత, ఐ ఆర్ పి పి యాకయ్య మెసెంజర్ రత్నపురం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్ నిర్మాణాలు అంత అత్యవసరమా...?

**మున్సిపాలిటీ పారిశుధ్యం పై దృష్టి సారించాలి**

**రోడ్లు డ్రైనేజి లు లేని కాలనీలు ఎన్నో ... వీలిన గ్రామాల గోడు వినేదెవ్వరు ?**

**మహబూబాబాద్ మున్సిపాలిటీ పై ప్రత్యేక కథనం**



**మహబూబాబాద్ జూన్ 05:**
మానుకోట జిల్లా కేంద్రంలో ఇప్పుడు ప్రజల నోట్లో నానుతున్న వార్త జంక్షన్ నిర్మాణాలు అంత అత్యవసరమా ...? అని ప్రధాన సమస్యలు పక్కన బెట్టి పనిమంతుడని సద్ది కట్టి పంపిస్తే బొడ్రాయి కాడా బోర్లా పడ్డట్టుగా మానుకోట మున్సిపాలిటీ తీరు కనిపిస్తుంది పాలకవర్గం లేకపోయినా ఆగమేఘాలపై జంక్షన్ లా నిర్మాణం చేపట్టిన ప్రజా ప్రతినిధుల తీరు జిల్లా ప్రజల చర్చ వేదిక అంశం గా మారింది మహబూబాబాద్ పట్టణం ముఖ్యంగా పలు వార్డులో కనీసం రోడ్లు డ్రైనేజి లో పారిశుధ్యం సమస్యలు కొట్టు మిట్టాడుతున్నాయ్ వీటిపై ప్రత్యేక దృష్టి సారించడం చాలా అవసరం.వచ్చేది వర్ష కాలం గత ఏడాది కురిసిన వర్షాలకు మానుకోట మొత్తం స్తంభించిపోయింది పలు వీదుల్లో నీరు నిలిచి ఉండటం చూశాం. కాలనీలు, లోతట్టు ప్రాంతాల ప్రజల కష్టాలు ఎంత చెప్పినా తక్కువే. ఇటువంటి తరుణంలో వీటిపై దృష్టిపెట్టకుండా కేవలం పట్టణ సుందరీకరణ అంటూ వేసినా జంక్షన్ లను పీకి మల్లి కొత్తవి వేస్తున్నారు గత ప్రభుత్వంలో జంక్షన్ నిర్మాణనానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 2ఏండ్లు రాగానే పాతవాటిని తీసి కొత్తవాటిని వేస్తున్నారు ఇది కేవలం కాంట్రాక్టర్ల కమిషన్ల కోసమా అని విమర్శలు వస్తున్నాయ్. పట్టణ సుందరీకరణ, కూడళ్ల ఆధునీకరణ పనులు ఎప్పుడైనా చేసుకోవచ్చు. తక్షణం చేయవలసిన అవసరాలపై దృష్టి పెట్టాలి. కాలనీల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. డ్రైనేజీ వ్యవస్థ పటిష్టం చేయాలి. రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి వర్షం నీరు నిలబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది .గత ప్రభుత్వం కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసింది. ఎంతో ఖర్చు చేసి అట్టహాసంగా ప్రారంభించిన ఆ వ్యవస్థ ఈ రోజు నిరుపయోగంగా ఉంది. అండర్ బ్రిడ్జి లో నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ప్రతినిధులు, కలెక్టర్ ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయం సేకరణ చేయాలి. పట్టణ అభివృద్ధితో పాటు ప్రజల యోగక్షేమాలు, జీవన స్థితిగతుల మెరుగు, ఇతర సమస్యలు తెలుసుకుని మెరుగైన పరిపాలన చేసే విధానం రూపొందించాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## పడగొట్టిన ప్రజాస్వామ్యం..
# తొడగొడుతోంది !



చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోడీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో..చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు తీసేస్తే..నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోడీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపిలో కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ..ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజ్‌పేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్ధతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడ్డది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోడీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఎ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోడీని అందలం ఎక్కించినందకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జిఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదల య్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నద ఇచూడాలి. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చి పోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తూ ఉండడం చూస్తున్నాం. ప్రజలు మామూలు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోడీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగనందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జిడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోడీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోడీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోడీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలాపాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోషుల్లో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటెన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో కృషి జరిగిందని చెప్పుకోవడం దారుణం. వ్యవసాయ చట్టాలను తేవడం, వదిలించుకోవడం కూడా జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలను తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వలేదు. అయినా మోడీ–అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించా లని ప్రయత్నిస్తున్నారు. అందుకే బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్మొహమాటంగా అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్దాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదా లో తొలిసారిగా మాట్లాడారు. నిజంగా గతంలో ఇలా మాట్లాడే అవకాశం ఎవరికీ లేదు. ఇప్పుడు విపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం తెచ్చుకున్నారు. అధికార కూటమితో తలపడేంతగా విపక్ష బలం పెరిగింది. రాహుల్, అఖిలేశ్ యాదవ్ల్ ప్రసంగంలో పచ్చి నిజాలు ఉన్నాయి. ప్రజలు ఆకలిబాధలు లెక్కలేయాని అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు దేశంలోని పరిస్థితులకు అద్దం పట్టింది. జిడిపి లెక్కలు, దేశం ఆర్థికంగా ఐదో స్థానంలో ఉందన్న లెక్కలు అబద్దాలని తేల్చేశారు. మొత్తంగా ప్రజాస్వామ్యం తలెత్తుకుంది. అందుకు పార్లమెంటులో సాగుతున్న ప్రసంగాలే నిదర్శనంగా చూడాలి.

# డిజిటల్ అరెస్టులు..పారాహుషార్..!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ–ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ–ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ–ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ. 1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు. వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు ఆనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

# సత్వర న్యాయం.. చట్టాల లక్ష్యం కావాలి !



బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసు కోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్దితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్ర చర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనా లను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితులత ోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి.సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది. మహిళలు, దివ్యాంగులు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు తాము నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న స్థిర, చరాస్తులనూ జప్తు చేసే అధికారం పోలీస్‌లకు ఉంటుంది. సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్షాలన్నింటినీ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన డిజి లాకర్‌లో భద్ర పరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా అన్నిపోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినందున , సాక్షాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం 6-6-2025






# అన్ని ఆటలు ఆడేస్తాడు..

రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాను వచ్చే ఏడాది మార్చిలో విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం విదితమే. అయినా సరే.. సినిమా షూటింగ్‌ని మాత్రం యమ స్పీడ్‌గా కానిచ్చేస్తున్నారు చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా. బుధవారం నుంచి కొత్త షెడ్యూల్ మొదలైంది. ఇది పూర్తిగా నైట్ షెడ్యూల్ కావడం విశేషం.

ఈ సినిమాలో నైట్ ఎఫెక్ట్ సీన్స్ చాలా ఉన్నాయట. ఈ సీన్స్ అన్నింటినీ ఈ షెడ్యూల్‌లోనే కంప్లీట్ చేస్తారని సమాచారం. రామ్‌చరణ్ ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో ఎంటరయ్యారు. త్వరలోనే జాన్వీ కపూర్ కూడా జాయిన్ అవుతారట. ఈ షెడ్యూల్‌లో ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్ కూడా ఉంటుందని సమాచారం. ఇందులో రామ్‌చరణ్ ఆట కూలీగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆ ఆటా ఈ ఆటా అని కాకుండా, అన్ని ఆటల్నీ ఇందులో రామ్‌చరణ్ ఆడేస్తారట. ఇది పీరియాడికల్ మూవీ కావడంతో అప్పటి వాతావరణం కళ్లకు కట్టేలా, ఉత్తరాంధ్ర సంస్కృతి ఉట్టిపడేలా భారీ ఖర్చుతో సెట్టింగులు నిర్మిస్తున్నారట. ఈ చిత్రాన్ని మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# అమ్మ నిజంగా దేవకన్యనే..!

'జగదేకవీరుడు అతిలోక సుందరి' చిత్రం ఇటీవలే రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన తల్లి, దివంగత శ్రీదేవిని గుర్తుచేసుకుంటూ ఆమెకు నివాళిగా జాన్వీకపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'జగదేకవీరుడు అతిలోక సుందరి' పోస్టర్స్ ముద్రించిన డెనిమ్ జాకెట్‌ను ధరించి..ఆ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. 'కొద్దిరోజుల క్రితమే రీరిలీజ్ వెర్షన్‌ను చూశాను. అద్భుతంగా అనిపించింది. అమ్మను చూస్తుంటే నిజంగా దేవకన్యలా అనిపించింది. తన ముద్దుముద్దు మాటలు, చేష్టలు అబ్బురపరిచాయి. చిరంజీవిగారి కామెడీ హైలైట్. ఇంత గొప్ప చిత్రాన్ని అందించిన దర్శకులు రాఘవేంద్రరావుగారి విజన్‌కు హ్యాట్సాఫ్' అని రాసుకొచ్చింది. ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం జాన్వీకపూర్ తెలుగులో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నది.

## హారర్ ఫ్రాంచైజీలో

# హనుమాన్ హీరో?



కోలీవుడ్‌లో సంచలనాత్మక హారర్ థ్రిల్లర్ 'డిమాంటి కాలనీ'. దీని సీక్వెల్ కూడా గ్రాండ్ సక్సెస్ అందుకుంది. త్వరలో ఈ ఫ్రాంచైజీ నుంచి 'డిమాంటి కాలనీ 3' కూడా రానుంది. మొదటి రెండు పార్టులకు దర్శకుడైన అజయ్ జ్ఞానముత్తు.. ఈ మూడో పార్ట్‌కి కూడా దర్శకత్వం వహిస్తారు. ఇందులో తేజా సజ్జా కథానాయకుడిగా నటించనున్నట్టు కోలీవుడ్ సమాచారం. ఇటీవలే తేజా సజ్జాని దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు కలిశారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనున్నదని తెలుస్తున్నది.

# అలా అనడం కరెక్ట్ కాదు

తెలుగు సినిమా అదృష్టంపై ఆధారపడే పరిశ్రమ. ఇక్కడ హిట్టే ముఖ్యం. విజయాలే ఇక్కడ అవకాశాలు తెచ్చిపెడుతుంటాయి. అందుకే ఉన్నంతలో విభిన్న కథల్ని ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది తెలుగమ్మాయి రీతూ వర్మ. పాత్రల్లో వైవిధ్యాన్ని చూపిస్తూ తానుంటే సినిమాకెళ్లే ఆడియన్స్‌ని సంపాదించుకుంది. ఈమె నటించిన 'దేవిక అండ డానీ' అనే వెబ్ సిరీస్ నేటి నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రీతూ మాట్లాడుతూ 'సినిమా అనేది టీమ్ వర్క్. హిట్టూ, ఫ్లాపూ ఒకరి చేతిలో ఉండదు. హిట్ అయితే క్రెడిట్ ఒకరే కొట్టేయడం, ఫ్లాప్ అయితే ఏ ఒక్క వ్యక్తినో నిందించడం సబబు కాదు. చాలాసార్లు ఫ్లాప్ అయితే హీరోహీరోయిన్లపై నిందలేస్తుంటారు. ఇంకా మాట్లాడితే గోల్డెన్ లెగ్, ఐరన్ లెగ్ అంటూ బిరుదులిచ్చేస్తుంటారు. తొలినాళ్లలో నేను నటించిన సినిమా సరిగ్గా ఆడకపోతే బాధపడేదాన్ని. ఇప్పుడైతే పట్టించుకోవడం మానేశా. సినిమా ఫలితం దైవాధీనం.. అంతే. ప్రస్తుతమైతే నా ఫోకస్ అంతా నటనపైనే. విభిన్నమైన పాత్రలు చేయాలనే కోరిక ఉంది' అని చెప్పుకొచ్చింది రీతూవర్మ.



Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656